వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 155 విశాఖపట్నం, 30 మార్చి 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## 10 పరీక్షలపై మంత్రి బొత్స సమీక్ష



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోపాలు కలుగకుండా సమర్ధ వంతంగా నిర్వహించాలని విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. పదవతరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌తో కలిసి బుధవారం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, పోలీసు,విద్యాశాఖ, వైద్యశాఖ, పోస్టల్, ఆర్.టి.సి. అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశంలో విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ మాట్లా డుతూ సమారు ఆరులక్షల పదిహేను వేల మంది హాజరైతున్న పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహిం చాలని తెలిపారు. పరీక్షల నిర్వహణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న దని, గత సంవత్సరం పరీక్షల నిర్వహణలో ఎదురైన యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు మొత్తం 8 రోజులు జరుగుతాయని, ప్రతి రోజూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతుందని ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు సదుపాయం ఏర్పాటుచేయాలని, కరెంటు నిరంతర సరఫరా చేయాలని తెలిపారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్.టి.సి. అధికారులు విద్యార్ధులకు అవసరమైన బస్సులు నడపాలని, విద్యార్ధుల హాలు టికెట్ ను బస్సు పాసుగా పరిగణించి ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్ జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యాశాఖ, పోలీసు, వైద్యశాఖ, పోస్టల్ శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు ప్రతిరోజు పరీక్షాకేంద్రాలను సందర్శించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో లోపాలపై వచ్చే సమాచారంపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాస్ కాపీయింగు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సెల్ పోన్లు, స్మార్ట్ వాచీ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేందాలలోనికి అనుమంతించ కూడదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ఎ. మల్లిఖార్జున, అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు,విద్యాశాఖ, వైద్యశాఖ, పోస్టలు అధికారులు పాల్గొన్నారు.

## అప్పన్న ఉత్సవాలకు స్వామీజీకి ఆహ్వానం



సింహాచలం, (విశాఖ సమాచారమ్): సింహాచలం అప్పన్న సన్నిధిలో నిర్వహించే ప్రధాన ఉత్సవాలకు దేవస్థానం అధికారులు, పండితులు విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం పీఠానికి వెళ్ళి ఆహ్వాన పత్రికను అందజేసారు. అప్పన్న సన్నిధిలో ఏటా నిర్వహించే చందనోత్సవం, తిరు

(మిగతా 2లో)

## సామాన్యులకు అందుబాటులో వినోదం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సామాన్యులకు అందుబాటులో సినిమా థియేటర్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని మాజీ మంత్రి, భీమిలి శాసన సభ్యులు శ్రీ ముట్టంశె ట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆనంద్ పురం మండలం వెల్లంకి గ్రామం సాధు మఠం వద్ద నూతనంగా నిర్మించిన చోటు మహా రాజ్ ఇగ్లూ

(మిగతా 2లో)

## చిరస్మరణీయులు ఎన్టీఆర్ : పల్లా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చిరస్మరణీయు లు ఎన్టీఆర్ అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పతాకాన్ని పల్లా ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం తెలుగు ప్రజల గుండెచప్పుడు గా ప్రసిద్ధికెక్కిందని అన్నారు ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సామాజిక న్యాయం మొదలైంది అన్నారు ఎన్టీఆర్ పార్టీ పెట్టిన వెంటనే అధికారంలోకి వచ్చిందని చెప్పారు ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలలో చైతన్యం కలిగిందని వ్యాఖ్యానించారు ఎన్టీఆర్ పార్టీ ఏ ఆశయాలతో పార్టీని స్థాపించారో అ ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తామని చెప్పారు ఈ భూ ప్రపంచం ఉన్నంతసేపు తెలుగుదేశం పార్టీ కూడా ఉంటుందని పార్టీకి నాయకత్వం వహిస్తున్న అపార అనుభవం గల పరిపాలన దక్షుకుడు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వానికి తోడుగా యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వంతో కూమమ పార్టీ మరింత పటిష్టమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు వీరి నాయకత్వంలో కాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని అన్నారు ఇప్పటికే రాష్ట్రంలో యువత పార్టీ పట్ల ఆకర్షతులవుతున్నారని అన్నారు ఈ సందర్భంగా మిఠాయిలు కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చోడే పట్టాభి అధ్యక్షుడు పలిశెట్టి తాతాజీ లొడగల కృష్ణ బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు తమ్మిన విజయ్ కుమార్ విల్లూరి చక్రవర్తి పుచ్చ విజయ్ కుమార్ పొడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీకి ప్రత్యేక హెూదాపై తేల్చేసిన కేంద్రం

న్యూఢిల్లీ: ఏపీలో ప్రత్యేక హెూదాపై కేంద్రం ఇవాళ మరో అప్ డేట్ ఇచ్చింది. ప్రత్యేక హెూదా డిమాండ్ పై ఇప్పటికే పలుమార్లు సీఎం జగన్ ఢిల్లీలో ప్రధాని మోడీని కలిసి వినతిపత్రాలు ఇవ్వడం, పార్లమెంటులో వైసీపీ, టీడీపీ ఎంపీల ప్రశ్నల నేపథ్యంలో కేంద్రం మరోసారి తన స్టాండ్ క్లియర్ చేసేసింది. ఇవాళ రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు హెూంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ సమాధానం ఇచ్చారు.

ప్రత్యేక హెూదా కలిగిన రాష్ట్రాలు, జనరల్ కేటగిరీ రాష్ట్రాల మధ్య పద్నాల్గవ ఆర్థిక సంఘం ఎలాంటి వ్యత్యాసాన్ని చూపలేదని కేంద్రం స్పష్టం చేసింది. అందుకే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదాకు బదులుగా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజిని ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ రాజ్యసభలో వెల్లడించారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తామన్న కేంద్ ప్రభుత్వ హామీ పరిస్థితి ఏమిటి అంటూ రాజ్యసభలో వైఎస్సార్సీపీ ఎంపీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు.

రాష్ట్రాలతో కేంద్రం పంచుకునే పన్నుల రాబడి సమాంతరంగా జరగాలన్న ఆర్థిక సంఘం సిఫార్సు మేరకే గతంలో పన్నుల పంపిణీలో 32 శాతం ఉన్న రాష్ట్రాల వాటాను 2015-2020 కాలానికి 42 శాతానికి పెంచినట్లు హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చెప్పారు. పదిహేనవ ఆర్థిక సంఘం సైతం 2020-2026 కాలానికి ఈ పంపిణీ నిష్పత్తిలో పెద్దగా మార్పులు చేయలేదన్నారు. కొత్తగా జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రంగా అవతరించినందున 42 శాతాన్ని 41 శాతానికి స్వల్పంగా తగ్గించినట్లు తెలిపారు. పన్నుల్లో వాటా పంపిణీ ద్వారా ఆయా రాష్ట్రాలు ఎదుర్కొంటున్న రెవెన్యూ లోటును పూడ్చడం లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాల్లో 90:10 నిష్పత్తిలో కేంద్రం, రాష్ట్రం భరించడం ఆంధ్రప్రదేశ్‌కు మంజూరు చేసిన ప్రత్యేక ఆర్థిక ప్యాకేజిలో ఒక అంశమని హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. 2015-16 నుంచి 2019-20 మధ్య కాలంలో విదేశీ ఆర్థిక సంస్థల రుణ సహాయంతో చేపట్టే ప్రాజెక్టల వ్యయాన్ని వడ్డీతో సహా కేంద్రమే చెల్లించడం ప్యాకేజీలో ప్రధాన అంశమని రాయ్ చెప్పారు. ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ పర్వత సానువులను ఆనుకుని ఉన్న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రాల్లో అమలు చేసే కేంద్ర పథకాల వ్యయంలో 90 శాతం కేంద్రం, 10 శాతం ఆయా రాష్ట్రాలు భరిస్తాయని మిగిలిన రాష్ట్రాలలో ఈ నిష్పత్తి 60:40గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## వివేకా కేసు దర్యాప్తుకు కొత్త సిట్



ఏపీలో మూడేళ్ల క్రితం తీవ్ర సంచలనం రేపిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు అంతకంతకూ ఆలస్యమవుతుండటంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో సీబీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఏఎస్పీ రామ్ సింగ్ తో పాటు ఆయన టీమ్ ను దర్యాప్తు నుంచి తప్పించింది. వారి స్థానంలో డీఐజీ చౌరాసియా నేతృత్వంలో మరో టీమ్ ను ఏర్పాటు చేసింది. దీనికి సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది.

వివేకా హత్య కేసు దర్యాప్తు అంతకంతకూ ఆలస్యమవుతున్న నేపథ్యంలో నిందితులకు బెయిల్ ఇవ్వాలంటూ వారి కుటుంబ సభ్యులు సుప్రీంకోర్టును ఆశ్రయించడం మొదలుపెట్టారు. దీంతో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. సీబీఐపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు..ఇంకెన్నాళ్లు దర్యాప్తు చేస్తారని ప్రశ్నించింది. అంతే కాదు కేసులో పురోగతి లేదని, అసలు కుట్రకోణం బయటపెట్టడంలో ప్రస్తుత దర్యాప్తు అధికారి రాంసింగ్ విఫలమయ్యారని వ్యాఖ్యానించింది. దీంతో సీబీఐపై ఒత్తిడి పెరిగింది.

సుప్రీంకోర్టు ఆగ్రహం నేపథ్యంలో సీబీఐ వివేకా హత్య కేసు దర్యాప్తును పర్యవేక్షిస్తున్న ఏఎస్పీ రామ్ సింగ్ ను తప్పించింది. ఆయన స్థానంలో డీఐజీ చౌరాసియా నేతృత్వంలో కొత్త సిట్ ను ఏర్పాటు చేసింది. ఇందులో చౌరాసియాతో పాటు ఎస్పీ వికాస్ సింగ్, అదనపు ఎస్పీ ముఖేష్ కుమార్, ఇన్ స్పెక్టర్లు శ్రీమతి, నవీన్ పునియా, అంకిత్ యాదవ్ ఉన్నారు. వీరు ఇప్పుడు వివేకా హత్య కేసులో సీబీఐ ఇప్పటివరకూ సేకరించిన ఆధారాలతో దర్యాప్తును కొనసాగిస్తారు.

మరోవైపు సీబీఐ ప్రతిపాదించిన కొత్త సిట్ కు ఆమోదం తెలిపిన సుప్రీంకోర్టు.. కేసు దర్యాప్తు ఏప్రిల్ 30లోగా ముగించాలని డెడ్ లైన్ విధించింది. అటు ఈ ఆదేశాల ప్రభావం నిందితుల బెయిల్ పిటిషన్లపై ఉండదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆరునెలల్లోగా వివేకా హత్యపై అభియోగాల నమోదు, విచారణ మొదలుకాకపోతే నిందితులు సాధారణ బెయిల్ కు అప్పీలు చేసుకోవచ్చని, అయితే అప్పుడు కూడా మెరిట్ ఆధారంగానే బెయిల్ ఇస్తామని వెల్లడించింది.

## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని డిప్యూటి కలెక్టర్ జె.మాధవి అన్నారు. బుధవారం ఏయూ ఫార్మశీ కళాశాల సమావేశ మందిరంలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతరం ఆరోగ్య జీవనం అలవరచుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాలకు, వ్యసనాలకు లోనవరాదని సూచించారు.

ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ సే నో టు డ్రగ్స్ నినాదంతో ముందుకు సాగాలన్నారు. యువత పెడతోవ పట్టకుండా వారిలో మంచి ఆలోచనలు పెంచడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 14500 ఏర్పాటు చేసి యువతను మత్తుపదార్థాలకు దూరంగా ఉంచే ప్రయత్నం చేస్తోందని వివరించారు. వ్యక్తి మానసిక, ఆర్థిక, శారీరక, సామాజిక స్థితిని మత్తుపదార్థాలు దెబ్బతీస్తాయన్నారు.

ఏయూ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ చైర్మన్ ఉమా రాజ్, ప్రభుత్వ మానసిక వైద్యశాల వైద్యులు డాక్టర్ కె.ప్రభాత్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ ఎల్.మాధవి, ఎక్సైజ్ విభాగం ఎస్ఐ జి.రాజేశ్వరి, ఫార్మశీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.శైలజ తదితరులు ప్రసంగించారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బీజేపీ అధ్యక్షుడు నడ్డా



ఈరోజు తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటోంది. పార్లమెంటు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ ఎంపీలు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఎన్టీఆర్ కు నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు గల్లా జయదేవ్, కేశినేని, కనకమేడల రవీందర్, తదితరులు పాల్గొన్నారు. ఇతర పార్టీల ఎంపీలు కూడా టీడీపీ నేతలో కలిశారు.

ఇదే సమయంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అక్కడకు చేరుకున్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ ఎంపీలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాజ్ పేయి హయాంలో టీడీపీ, బీజేపీ పార్టీల మధ్య అనుబంధాన్ని నడ్డాకు తెలుగుదేశం ఎంపీలు వివరించారు. టీడీపీతో బీజేపీకి ఉన్న సంబంధాలు తనకు తెలుసని చెప్పారు. ఇటీవల అండమాన్ మేయర్ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీలు పొత్తు పెట్టుకుని గెలిచాయి. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థికి నడ్డా ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## ఇక ఇంటి నుంచే ఓటేయవచ్చు



దేశంలో తొలిసారి 'ఓటు ఫర్ హెూమ్' అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రయోగాత్మకాన్ని దీన్ని అమల చేస్తోంది. కర్ణాటకలోని 80 ఏళు వయసు పైబడిన 12.15 లక్షల మంది ఓటర్లు ఇక నుంచి ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. కర్ణాటకలో ఈ ప్రక్రియ విజయవంతమైతే దీన్ని అన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తామని తెలిపారు.

రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులు (పిడబ్ల్యుడి) 80 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు ఇంటి నుంచే ఓటు వేయవచ్చని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ బుధవారం ప్రకటించారు. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 80 ఏళ్లు పైబడిన ఓటర్లు 12.15 లక్షలు దివ్యాంగుల ఓటర్లు 5.55 లక్షల మంది ఉన్నారు.

కర్ణాటకలో తొలిసారిగా 9.17 లక్షల మంది ఓటర్లు ఉన్నారని 17 ఏళ్లు పైబడిన 1.25 లక్షల మంది అడ్వాన్స్ అప్లికేషన్ ఫెసిలిటీ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని సీఈసీ తెలిపింది.

మొత్తం 41000 మంది దరఖాస్తుదారులు ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్లు నిండుతారు. వారు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హులు.

ఎన్నికల కమిషన్ కర్ణాటక రాష్ట్రంలోని 224 అసెంబ్లీ నియోజకవర్గాలలో 58282 పోలింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేస్తుంది. ఒక్కో పోలింగ్ స్టేషన్కు సగటు ఓటర్ల సంఖ్య 883గా ఉంది. సగం పోలింగ్ స్టేషన్లు వెబ్ కాస్టింగ్ సదుపాయాన్ని కలిగి ఉంటాయి. 1320 పోలింగ్ స్టేషన్లను మహిళలు నిర్వహిస్తారు. మెరుగైన

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## అప్పన్న ఉత్సవాలకు స్వామీజీకి ఆహ్వానం

కళ్యాణోత్సవాలు ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే వచ్చాయి. ఏప్రిల్ 2వ తేదీన తిరు కళ్యాణోత్సవం, 23వ తేదీన చందన మహోత్సవం నిర్వహించనున్నారు. ఉత్సవాలకు హాజరు కావల్సిందిగా పీఠాధిపతులను సింహాచలం దేవస్థానం ఇన్ ఛార్జ్ ఈఓ త్రినాధ్, పండితులు కోరారు. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం మెరుగైన ఏర్పాట్లు చేయాలని, వేసవికాలం అయినందున ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్వరూపానందేంద్ర స్వామి అధికారులకు సూచించారు.

### సామాన్యులకు అందుబాటులో వినోదం

సినిమా థియేటర్ నీ ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చుట్టు పక్కల ఉన్న ప్రజలకు వినోదం అందుబాటులోకి వచ్చిందని అన్నారు. థియేటర్ యజమాని శివ కృష్ణ మాట్లాడుతూ, తక్కువ బడ్జెట్, నిర్వహణ వ్యయంతో మినీ ఇగ్లూ సినిమా థియేటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో మొత్తం వంద వరకు సీట్లు వున్నాయని తెలిపారు. టిక్కెట్లు బుక్ మై షో యాప్ ద్వారా కూడా టికెట్స్ బుక్ చేసు కోవచ్చు అన్నారు. హీరో నాని, కీర్తి సురేష్ లు నటించిన దసరా సినిమా గురువారం నుంచి ప్రదర్శి స్తాము అన్నారు. రోజుకు నాలుగు ఆటలు వుంటాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు తోట రాజీవ్, భీమిలి వైసీపీ ఇంఛార్జి ముట్టంశెట్టిమహేష్, థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇక ఇంటి నుంచే ఓటేయవచ్చు

ఓటరు అనుభవం కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు.

మే 10న కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా మే 13న ఫలితాలు వెల్లడి కానున్నాయి. మొత్తం 224 నియోజకవర్గాలకు ఒకే సారి ఎన్నికలు జరగనుండగా ఎన్నికల పోరు ప్రధానంగా కాంగ్రెస్ బీజేపీ జనతాదళ్ ( సెక్యులర్) పార్టీల మధ్యన ఉంది.

## భాజపా విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దానేష్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతీయ జనతా పార్టీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీరంగం ధనేశ్వర రావు అలియాస్ ధానేష్ ను నియమిస్తూ విశాఖ జిల్లా అధ్యక్షులు శ్రీ రవీంద్ర మేడపాటి గారు నియామక పత్రాన్ని అందించడం జరిగింది.

దానేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో 2014 నుంచి పార్టీకి తగినంత సమయం ఇస్తూ పాత 35వ వార్డు ప్రధాన కార్యదర్శిగా, వార్డు అధ్యక్షునిగా, విశాఖ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా, విశాఖ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ 2019 భాజపా పార్టీ సభ్యత్వ నమోదు జిల్లా సోషల్ మీడియా ప్రముఖుగా, ఉత్తర నియోజకవర్గం సభ్యత్వ నమోదు ఇన్చార్జిగా, ఉత్తర నియోజకవర్గం భాజపా సంస్థాగత ఎన్నికల ఇన్చార్జిగా, కోవిడ్ సమయంలో హెల్త్ వాలంటీర్స్ జిల్లా సభ్యునిగా, జాతీయ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు విశాఖ జిల్లాలో చేసినటువంటి బూత్ స్వసక్తికరన్ అభియాన్, ప్రజా పోరు కార్యక్రమానికి ఉత్తర నియోజకవర్గం బాధ్యునిగా, ఎమ్మెల్సీ ఎన్నికల సభ్యత్వ నమోదు ఇన్చార్జిగా ఎన్నికల ఇన్చార్జిగా పలు కీలక సమయాలలో పార్టీ ఆదేశాల మేరకు పూర్తి సమయం ఇచ్చి పని చేసినందుకు పార్టీ గుర్తించి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు విశాఖ జిల్లా అధ్యక్షులు శ్రీ రవీంద్ర మేడపాటి గారికి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజుకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ శ్రీ పివిఎన్ మాధవ్ గారికి, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి ఎస్విఎస్ ప్రకాష్ రెడ్డికి మొదలగు నాయకులకు కార్యకర్తలకు విశాఖ జిల్లా కుటుంబ సభ్యులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలియజేయడం జరిగింది.

# మీమర్స్ ట్రోలర్స్ కు పోలీసుల గట్టి వార్నింగ్

అతి సర్వత్రా వర్జయితే.. ఏదైనా ఒక లిమిట్ ప్రకారం చేస్తేనే అది అందం.. ఆనందం.. కానీ పరిధి దాటితే అనర్థమే. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ట్రోలింగ్మీమ్స్ అంటేనే ప్రముఖులంతా భయపడిపోతున్నారు. మొన్నటికి మొన్న మంత్రి మల్లారెడ్డి 'కష్టపడ్డా' అన్న డైలాగుకు జరుగుతున్న ట్రోలింగ్ అంతా ఇంతాకాదు.. ఇదే కాదు రాజకీయ ప్రముఖులు సినీ ప్రముఖులు మాట్లాడే మాటలపై భారీ ఎత్తున కొందరు ట్రోలింగ్ చేస్తుంటారు. వారి పరువు తీసేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటారు. ఇక నుంచి వారి ఆట కట్టడం గ్యారెంటీ అని పోలీసులు తాజాగా అరెస్ట్ తో హెచ్చరికలు పంపారు.

తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ట్రోలర్స్ మీమర్స్ రెచ్చిపోతున్నారు. సోషల్ మీడియాలో ప్రజాప్రతినిధులు సినీ ప్రముఖలపై ఇష్టానుసారంగా మీమ్స్ చేస్తూ ట్రోలింగ్ చేస్తూ దీన్నో మాఫియాగా తీర్చిదిద్దుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రాజకీయ నాయకులు సినీ ఇతర రంగాల ప్రముఖులు ఈ ట్రోలింగ్ బారిన పడుతున్నారు. దీన్ని నియంత్రించే మార్గమే లేకుండా పోయింది ఇన్నాళ్లు. కానీ ఇప్పుడు



పోలీసులు పలు అరెస్ట్ లు చేసి మీమర్స్ ట్రోలర్స్ కు గట్టి హెచ్చరికలు పంపారు.

హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ స్నేహ మెహ్రా తాజాగా పలువురు ప్రజాప్రతినిధులపై ట్రోలింగ్ చేసిన 20 మందిపై కేసులు నమోదు చేసి 8 మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మరో 30 మంది ట్రోలర్లకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. చట్టాలు చేసే లీడర్లపై అలానే మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే తాట తీస్తామంటూ పోలీసులు హెచ్చరించారు.

అసభ్యకరమైన పోస్టులు చేసినా.. మీమ్స్ ట్రోల్ చేసినా ఫొటో మార్ఫింగ్ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇటీవల కాలంలో కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ పెచ్చరిల్లి ట్రోలింగ్ చేస్తున్నాయని డీసీపీ క్రైమ్ స్నేహా తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని యూట్యూబ్ చానెళ్లలో రాజకీయ నాయకులు సెలబ్రెటీలపై అసభ్యకరమైన రీతిలో పదాలు వాడి ట్రోల్ చేశారు. దీనిపై సైబర్ క్రైమ్ నిఘా పెట్టి మరీ ఆధారాలు సేకరించింది.

తాజాగా ఛానల్ నిర్వాహకులను అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసింది. ఇకపై ట్రోలర్స్ మీమర్స్ ఎవరైనా సరే ఇష్టానుసారంగా అవమానించేలా వీడియోలు రూపొందించినా షేర్ చేసినా చర్యలు తీసుకుంటామని.. జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. రేటింగ్ డబ్బు కోసం అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై ఇక నిఘా పెంచుతున్నట్టు డీసీపీ హెచ్చరించారు.

ఇష్టానుసారంగా రెచ్చిపోయే ట్రోలర్స్ మీమర్స్ కు ఇలా పోలీసులు షాకిచ్చారు. ఎదుటివారిని కించపరిచేలా వీరు చేసే అతి వల్ల ఇప్పటికే చాలా మంది చాలా రకాలుగా మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటుండడంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రోలర్స్ బుద్ధి తెచ్చుకొని తీరు మార్చుకోకపోతే జైలు పాలు కావాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## పంచాంగం

గురువారం 30-03-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : శు. నవమి రా. 11.44 |
| నక్షత్రం | : పునర్వసు రా. 11.27 |
| వర్జ్యం | : ఉ. 10.18 ల 12.02 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## ఒకే కాన్పులో నలుగురు పిల్లలకు జన్మనిచ్చిన మహిళ



సాధారణంగా ఒక కాన్పులో ఇద్దరు పిల్లలకు జన్మనిస్తేనే చాలా అరుదైన విషయంగా మాట్లాడుకుంటూ ఉంటారు. ముగ్గురు పిల్లలకు జన్మనిస్తే చాలా పెద్ద విషయం.. అదే నలుగురు పిల్లలకు జన్మనిస్తే వండర్ అనుకోవాల్సిందే.

కోటిలో ఒకరు ఇలా ఒకే కాన్పులో నలుగురికి జన్మనిచ్చే మహిళలు ఉంటారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ అరుదైన ప్రసవం జరిగింది.

రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలో లావణ్య ఒకే కాన్పులో నలుగురు పిల్లలకు జన్మనిచ్చింది. సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన లావణ్య కాన్పుకోసం ముస్తాబాద్ ఆసుపత్రిలో జాయిన్ అయింది. ఆమెకు 9 ఏళ్ల క్రితం మొదటి కాన్పులో బాబు జన్మించాడు. ఇది రెండవ కాన్పు ఆమెకు.

రెండవ కాన్పులో ఏకంగా నలుగురు పిల్లలు జన్మించారు. నలుగురు పిల్లలో ముగ్గురు బాబులు మరియు ఒక పాప జన్మించింది. మొత్తంగా లావణ్య దంపతులకు అయిదుగురు పిల్లలు అయారు. నలుగురు కొడుకులు ఒక కూతురు. పుట్టిన పిల్లలు అంతా కూడా ఆరోగ్యంగా ఉన్నారట.

నలుగురు కూడా కేజీ కి కాస్త అటు ఇటుగా పుట్టినట్లుగా వైద్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం నలుగురు పిల్లలను కూడా స్థానిక పిల్లల ఆసుపత్రి లో ఉంచినట్లుగా వైద్యులు పేర్కొన్నారు. ఒకే కాన్పులో లావణ్య నలుగురు పిల్లలకు జన్మనిచ్చిన విషయం స్థానికంగా హాట్ టాపిక్ గా మారింది.

# "జనపనార వ్యర్థాలతో నూలు ఉత్పత్తిపై ప్రభుత్వ ప్రోత్సాహం

విజయవాడ, (పీఐబీ): స్వచ్ఛభారత్ మిషన్- అర్బన్ 2.0 కింద వ్యర్థరహిత నగరాల అభివృద్ధి, స్వచ్ఛత అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకుని వ్యర్థాల నిర్వహణ రంగంలో వాణిజ్యపరంగా అభివృద్ధి చేయడానికి వినూత్న/స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం తో అభివృద్ధి చేసిన ప్రతిపాదనలు పంపాలని భారతీయ సంస్థలను కోరింది. దేశంలో నగరాలకు వ్యర్థాల నుంచి విముక్తి కలిగించి వ్యర్థాల నుంచి సంపద సృష్టించాలన్న లక్ష్యంతో శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా చట్టబద్ధ సంస్థగా పనిచేస్తున్న టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు ప్రతిపాదనలు ఆహ్వానించింది.

అందిన ప్రతిపాదనలు పరిశీలించిన టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు ఈ రోజు న్యూఢిల్లీకి చెందిన మెసర్స్ సాహి ఫ్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డుతో కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు జనపనార, రేగు, అవిసె లాంటి వ్యవసాయ వ్యర్థాలు ఉపయోగించి నూలు ఉత్పత్తి, వాణిజ్యీకరణ కార్యకలాపాలు చేపడుతుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం 2.08 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. మొత్తం వ్యయంలో టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు 1.38 కోట్ల రూపాయలను సమకూరుస్తుంది.

పారిశ్రామిక జనపనారలో 0.3% కంటే తక్కువ టెట్రా హైడ్రో కానబినాల్ కలిగి ఉండే గంజాయి సాటివా కలిగి ఉంటుంది. చిన్న గోధుమ గింజలు ప్రోటీన్, ఫైబర్ , ఆరోగ్యకరమైన కొవ్వు ఆమ్లాలు కలిగి పోషకాహారంగా ఉంటాయి, వీటిలో ఒమేగా-3, ఒమేగా-6 ఉంటాయి. వీటివల్ల అనేక వ్యాధుల తీవ్రత తగ్గుతుంది. గుండె, చర్మం, కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

అదనంగా, సెల్యులోజ్, హెమి సెల్యులోజ్, పెక్టిన్, లిగ్నిన్ మొదలైన యాంటీ బాక్టీరియల్ లక్షణాలను జనపనార కాండం కలిగి ఉంటుంది. వాటి కూర్పు కారణంగా యూవీ కిరణాల ప్రసారాన్ని అడ్డుకుంటుంది. పత్తితో పోలిస్తే జనపనార సాగులో తక్కువ మొత్తంలో నీటిని వినియోగిస్తారు. పత్తి పాలిస్టర్ నూలుతో పోల్చి చూస్తే జనపనార తక్కువ కార్బన్డయాక్సైడ్ ను విడుదల చేస్తుంది. తక్కువ ఇంధనాన్ని మెరుగైన కార్బన్ సీక్వెస్ట్రేషన్ను ఉపయోగిస్తుంది. అయితే,స్థిరమైన, పర్యావరణ అనుకూలమైన ఫైబర్ మరియు బలమైన అత్యంత మన్నికైన సహజ వస్త్ర ఫైబర్లలో ఒకటిగా ఉన్నప్పటికీ సరైన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడంతో జనపనార వినియోగం ఎక్కువగా లేదు.

వ్యర్థాల నుంచి సంపద సృష్టించడానికి వినూత్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మూడు దశల్లో వ్యర్థాలను శుద్ధి చేసి నూలు/ నూలు ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తారు.

డెకోర్టికేషన్: జనపనార కాండం నుంచి దేశీయంగా అభివృద్ధి చేసిన డెకార్టికేటర్ యంత్రం ద్వారా కణాలు వేరు చేస్తారు.

వెట్ ప్రాసెసింగ్: సేకరించిన నూలును అధిక ఉష్ణోగ్రత అధిక పీడన యంత్రాలను ఉపయోగించి ఆల్కలీ / ఎంజైమ్లతో శుద్ధి చేస్తారు.

ఫైబర్ ప్రాసెసింగ్: శుద్ధి చేసిన నూలును కార్డింగ్ ద్వారా వేరు చేసి నీడిల్ పంచింగ్ లాంటి పద్ధతుల్లో ప్రాసెస్ చేస్తారు.

జనపనార కాండం నుంచి ఉత్పత్తి చేసే నూలు వృత్తాకార ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడడమే కాకుండా రైతుల ఆదాయాన్ని ఏడు రెట్ల వరకు పెంచుతుంది.

ఈ సందర్భంగా టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు కార్యదర్శి రాజేష్ కుమార్ పాఠక్ మాట్లాడుతూ "సామాన్యుల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి వినూత్న స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి సహాయ సహకారం అందించేందుకు టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు సిద్ధంగా ఉంది. అనేక అంకుర సంస్థలు నూతన రంగాలలోకి ప్రవేశిస్తున్నాయి.తమ ప్రయత్నాలు విజయం సాధించడానికి ఆర్థిక సహాయాన్ని కోరుతున్నాయి. వ్యవసాయ వ్యర్థాల నుంచి నూలు ఉత్పత్తి చేయడానికి వినూత్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పని చేయడానికి ముందుకు వచ్చింది." అన్నారు.

## ఘనంగా టీడీపీ 41వ ఆవిర్భావ వేడుకలు

హైదరాబాద్: టీడీపీ 41వ ఆవిర్భావ వేడుకలు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో ఘనంగా మొదలయ్యాయి. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయిన ఈ సభకు తెలుగు రాష్ట్రాల నుంచి 15 వేల మందికి పైగా ప్రతినిధులు హాజరుకావడం గమనార్హం. సభను విజయవంతం చేసేందుకుగాను పార్టీ భారీ ఏర్పాట్లు చేసింది. వేదిక వద్ద ఎల్ఈడీ తెరలు, నగరమంతటా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. చంద్రబాబు మధ్యాహ్నం 3 గంటలకు తన ఇంటి నుంచి బయలుదేరి ఎన్టీఆర్ ఘాట్కు వెళ్లి నివాళు లర్పించారు. 4 గంటలకు ఎగ్జిబిషన్ గ్రౌండ్కు చేరుకున్నారు.

41వ ఆవిర్భావ వేడుక సందర్భంగా కేక్ కట్ చేశారు. తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్కు కేక్ తినిపించారు. అమరులైన కార్యకర్తలకు చంద్రబాబు నివాళు లర్పించారు.

### ఏడున్నర దశాబ్దాల తర్వాత భారత గడ్డపై చీతాల జననం



గతేడాది ఆఫ్రికా దేశం నమీబియా నుంచి తీసుకువచ్చిన చీతాల్లో ఒకటి ప్రసవించింది. ఈ చీతా పేరు సియా. ఇది నాలుగు చీతా పిల్లలకు జన్మనిచ్చింది. మధ్యప్రదేశ్ లోని కునో జాతీయ అభయారణ్యంలో ఈ చీతాలు ఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా భారత్ లో చీతాల జాడలేదు. దాంతో నమీబియా నుంచి 8 చీతాలను ప్రత్యేక విమానంలో భారత్ తీసుకురాగా, ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా వాటిని కునో నేషనల్ పార్క్ లో విడుదల చేశారు.

కాగా, సాషా అనే ఆడ చీతా ఇటీల కిడ్నీ వ్యాధితో మరణించింది. అది మరణించిన కొన్నిరోజులకే సియా అనే చీతా 4 పిల్ల చీతాలకు జన్మనిచ్చింది.

1947లో ఇప్పటి చత్తీస్ గఢ్ లోని కోరియా జిల్లాలో చివరి చీతా మృత్యువాత పడింది. భారత్ లో ఇవి అంతరించిపోయిన జాతి అని 1952లో అధికారికంగా ప్రకటించారు. విచ్చలవిడి వేట, అటవీ విస్తీర్ణం తగ్గిపోవడం వంటి కారణాలతో చీతాలు భారత గడ్డపై కనిపించకుండాపోయాయని నిపుణులు చెబుతున్నారు.

# శ్రీరామ నవమి విశిష్టత

దశావతారాల్లో ఏడవ అవతారంగా, రావణ సంహరనార్థమై, శ్రీరాముడు వసంత రుతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారం నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12గంటలకు జన్మించారు. ప్రతి సంవత్సరం ఈ రోజునే శ్రీరామనవమిని పండగలా జరుపుకుంటాం.

శ్రీరాముని జన్మదినమైన చైత్రశుద్ధ నవమి నాడు "శ్రీ రామ నవమి"గా పూజలు జరుపుకుంటుంటాం. దేశవ్యాప్తంగా రామునికి పూజలు జరుగుతాయి. శ్రీరామనవమి రోజున వీధులలో పెద్ద పెద్ద తాటాకు పందిళ్ళు వేసి, సీతారామ కళ్యాణం చేస్తారు. శ్రీ రాముడికి అరటి పండ్లంటే ప్రీతికరం. కొలిచేటపుడు అరటిపండ్లతో నివేదన తప్పనిసరి.

ఇళ్ళల్లో కూడా యధాశక్తిగా రాముని పూజించి వడపప్పు, పానకం, నైవేద్యం చేసి అందరికీ పంచుతారు. అలానే ఉత్సవాల్లో భాగంగా అన్నదానం నిర్వహిస్తుంటారు. గ్రామాల్లో పేద, ధనిక బేధాలు లేకుండా రాములోరి ప్రసాదంగా స్వీకరించటం పరిపాటి. శ్రీరామ నవమి రోజున సీతారామ కళ్యాణం చేయిస్తే.. సకల శుభాలు చేకూరుతాయి. అష్టైశ్వర్యాలు చేకూరుతాయి.

అయోధ్య రాజైన దశరథుడు, రాణి కౌసల్యలు జరిపిన "పుత్ర కామేష్టి యాగ" ఫలితంగా కలిగిన సంతానం శ్రీరాముడు. దశావతారాల్లో శ్రీరామావతారం ఒకటి. శ్రీరాముని జనన సమయంలో అప్పటికే రాక్షసుడైన రావణుడు భగవదారాధకులను, మునులను, దేవతలను ముప్పతిప్పలు పెడుతూ లోకాలని అల్లకల్లోలం చేస్తున్నాడు. రావణ సంహారం చేసి ధర్మాన్ని రక్షించాడు. మానవుడు ఎలా ఉండాలి, బంధాలను ఎలా గౌరవించాలి, కాపాడుకోవాలి అని ఆచరించి చూపించాడు శ్రీరామచంద్రుడు. మనం శ్రీరామ నవమి పండగను భద్రాచలంలో ఏ రోజైతే చేస్తారో అదే రోజు అందరు అన్ని ప్రాంతాల వారు జరుపుకోవాలి.

శ్రీ రామనవమి రోజున ఉదయం ఆరు గంటలకు నిద్రలేచి, తలంటు స్నానం చేసి పసుపు రంగు దుస్తులు ధరించాలి. పూజామందిరము, ఇల్లు మొత్తం శుభ్రం చేయాలి. పూజామందిరము, గడపకు పసుపు, కుంకుమ ఇంటి ముందు రంగవల్లికలతో



అలంకరించుకోవాలి. పూజకు ఉపయోగించే పటములకు గంధము, కుంకుమ పెట్టి సిద్ధంగా ఉంచాలి.

శ్రీ సీతారామలక్ష్మణ, భరత, శతృఘ్నులతో కూడిన పటము లేదా శ్రీరాముని ప్రతిమను గానీ పూజకు ఉపయోగించవచ్చు. పూజకు సన్నజాజి, తామర పువ్వులు, నైవేద్యానికి పానకం, వడపప్పు, కమలాకాయలు సిద్ధం చేసుకోవాలి.

అలాగే పూజకు ముందు శ్రీరామ అష్టోత్తరము, శ్రీరామరక్షా స్తోత్రము, శ్రీరామాష్టకము, శ్రీరామ సహస్రము, శ్రీమద్రామాయణం వంటి స్తోత్రాలతో శ్రీరాముడిని స్తుతించాలి. ఇంకా శ్రీరామ పట్టాభిషేకము అనే అధ్యాయమును పారాయణము చేయడం ద్వారా శుభఫలితాలు చేకూరుతాయి.

శ్రీరామ దేవాలయం దర్శించుకోవడం మంచిది. అలాగే దేవాలయాల్లో పంచామృతముతో అభిషేకం, శ్రీరామ ధ్యానశ్లోకములు, శ్రీరామ అష్టోత్తర పూజ, సీతారామకళ్యాణము వంటి పూజాకార్యక్రమాలను జరిపిస్తే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తికావడంతో పాటు సకలసంపదలు చేకూరుతాయి. అలాగే శ్రీరామనవమి రోజున శ్రీరామదేవుని కథ వ్రతమును ఆచరించడం మంచిది.

నవమి రోజున మధ్యాహ్నం 12 గంటలకు పూజ చేయాలి. పూజకు కంచు దీపము, రెండు దీపారాధనలు, ఐదు వత్తులు ఉపయోగించాలి. పూజ చేసేటప్పుడు తులసి మాలను ధరించడం చేయాలి. పూజ పూర్తయిన తర్వాత అన్నదానం, శ్రీ రామరక్షా స్తోత్రము, శ్రీరామ నిత్యపూజ వంటి పుస్తకాలను తాంబూలముతో కలిపి ముత్తైదువులకు ఇవ్వడం ద్వారా శుభఫలితాలు ఉంటాయి.

శ్రీ రామనవమి రోజున పానకం-వడపప్పు ప్రాముఖ్యత ఉంటుంది. నవమి రోజున పానకం-వడపప్పు తయారు చేసి మహా ప్రసాదంగా స్వీకరిస్తారు. దీని వెనుక ప్రాకృతిక పరమార్థమూ లేకపోలేదు. ఇది వేసవికాలం. కాబట్టి, వీటిని ప్రసాదరూపంలో సేవించడం వల్ల మనుషుల ఆరోగ్యం, ఆయుష్షు అభివృద్ధి కలుగుతాయని ఆయుర్వేద పండితుల అభిప్రాయం. మన ప్రసాదాలన్నీ సమయానుకూలంగా, ఆరోగ్యాన్ని బట్టి నిర్ణయించినవే. వడపప్పు - పానకం కూడా అంతే. శరదృతువు, వసంత రుతువులు యముడి కోరల్లాంటివని దేవీభాగవతం చెబుతోంది. ఈ రుతువులో వచ్చే గొంతు వ్యాధులకు పానకంలో ఉపయోగించే మిరియాలు, ఏలకులు ఉపశమనాన్ని ప్రసాదిస్తాయని, ఔషధంలా పనిచేస్తాయని లౌకికంగా చెబుతారు. పానకం విష్ణువుకి ప్రీతిపాత్రమైంది.పెసరపప్పు శరీరంలోని ఉష్ణాన్ని తగ్గించి, చలవ చేస్తుంది. జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. దేహకాంతికి, జ్ఞానానికి ప్రతీక. పెసరపప్పును 'వడ'పప్పు అంటారు. అంటే మండుతున్న ఎండల్లో 'వడ' కొట్టకుండా వేడి నుంచి కాపాడుతుందని అర్థం. పెసరపప్పు బుధగ్రహానికి ప్రీతిపాత్రమైనది. పూర్వీకులకు పెసరపప్పు ఎంతో ప్రశస్తమైనది. ఇక పానకం ఎలా చేయాలో చూద్దాం.. కావలసిన పదార్థాలు : బెల్లం - 3 కప్పులు మిరియాల పొడి - 3 టీ స్పూన్లు, ఉప్పు : చిటికెడు, శొంఠిపొడి : టీ స్పూన్, నిమ్మరసం : మూడు టీ స్పూన్లు, యాలకుల పొడి : టీ స్పూన్ నీరు : 9 కప్పులు

తయారీ విధానం : ముందు బెల్లాన్ని మెత్తగా కొట్టుకుని.. నీళ్ళలో కలుపుకోవాలి. బెల్లం మొత్తం కరిగాక.. పలుచని క్లాత్లో వడకట్టాలి. ఇందులో మిరియాలపొడి, శొంఠి పొడి, ఉప్పు, యాలకల పొడి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. అంతే పానకం సిద్ధమైనట్లే.

అలాగే వడపప్పు ఎలా చేయాలంటే..? కావలసిన పదార్థాలు: పెసరపప్పు - కప్పు, కీరా - ఒక ముక్క, పచ్చిమిర్చి - 1 (తరగాలి), కొత్తిమీర తరుగు- టీ స్పూన్, కొబ్బరి తురుము -టేబుల్ స్పూన్, ఉప్పు - తగినంత

తయారీ విధానం: పెసరపప్పును నాలుగు గంటలు నీళ్లలో నానబెట్టాలి. నీటిని వడకట్టేసి, పప్పు ఒక గిన్నెలో వేయాలి. దాంట్లో కీరా తరుగు, పచ్చిమిర్చి, కొత్తిమీర, కొబ్బరి, ఉప్పు వేసి కలపితే వడపప్పు రెడీ అయినట్లే. ఈ ప్రసాదాలను స్వామివారికి నివేదన చేసి భక్తులకు వితరణ చేయాలి.

వి-శాఖ సమాచారమ్

గురువారం 30-03-2023

# శ్రీరాముని విశిష్టత

శ్రీరామ పట్టాభిషేకం మూర్తి లేని ఇల్లు ఉండకూడదు. ఉండి తీరాలి. ఎందుచేత అంటే ప్రణవాన్ని పిల్లలు, స్త్రీలు, పలకకూడాదు. కానీ 'ఓం'కారాన్ని తీసుకువచ్చి ఇంట్లో పూజ చేయడానికి తేలిక మార్గం ఏమిటంటే శ్రీరామ పట్టాభిషేకం. పట్టాభిషేకంలో అందరూ ఉన్నా మనం ఇంట్లో పెట్టుకునే పట్టాభిషేక మూర్తిలో నలుగురే ఉంటారు సీతారాములు, లక్ష్మణస్వామి, కాళ్ళ దగ్గర హనుమ. రాముడు అకారానికి ప్రతినిధి, **యో వేదాదౌ స్వరఃప్రోక్తః! వేదాంతేచ ప్రతిష్ఠితః!.** అకారం విష్ణువు అయితే ఉకార మకారములు లక్ష్మణస్వామి, సీతమ్మ. 'మ్' అనే నాదస్వరూపం వాయుపుత్రుడైన హనుమ. అకార ఉకార మకార నాద స్వరూపమైనటువంటి హనుమతో కలిపి ఓంకారమే ఇంట్లో సీతారామచంద్రమూర్తి యొక్క పట్టాభిషేక మూర్తిగా ఉంటుంది. ఆయనకి పూజ చేయడానికి వాళ్ళు చేయవచ్చా? వీళ్ళు చేయవచ్చా? అని అభ్యంతరం ఉండదు. కాబట్టి ఓంకారానికి పూజ చేయడం ఎంత గొప్పదో పట్టాభిషేకానికి పూజ చేయడం అంత గొప్పది. రెండు రాముడికి ఒక్కడికే రెండు పేర్లు ఉంటాయి. వీర రాఘవ, విజయ రాఘవ. ఆయన ఎప్పుడూ కోదండం చేత్తో పట్టుకుంటాడు. అపజయం అన్నది రాముడికి లేదు. రాముడు ఆర్తత్రాణపరాయణుడు. అటువంటి రాముడు ఇంట్లో ఉంటే నిర్భయత్వం. చెడు స్వభావం కలిగిన వారు ఇంట్లోకి రారు. కానీ పూజకు సంబంధించినంత వరకు పంచాయతనంలో సీతారామచంద్రమూర్తి పట్టాభిషేకమూర్తిని పెట్టుకుని చేయాలి అన్న కోరిక విష్ణువుయందు సమన్వయం చేసుకోవాలి. వేంకటేశ్వరుడు ఉన్నాడు మూర్తిలో. రామచంద్రమూర్తియే వేంకటేశ్వరుడు. అన్నమాచార్యుల వారు ఆయన చేతిలో దశావతారాలూ చూశాడు. అన్నీ వేంకటేశ్వర స్వామివారే. అయినప్పుడు వేంకటేశ్వరుడే రామచంద్రమూర్తి. మనస్సుతో చూడగలిగినటువంటి శక్తికి ఎదిగి ఉంటే హనుమ ఆయన పాదాల దగ్గర కూర్చున్నట్లు సీతారామలక్ష్మణులు అక్కడ ఉన్నట్లు భావన చేసి వేంకటేశ్వరుడి పాదాల దగ్గర రామచంద్రమూర్తికి సమర్పిస్తున్నట్లు పూజ చేయడం ఉత్కృష్టమైనటువంటి పూజ. కాదంటే దానికి మార్గం ఏమిటంటే తూర్పు గోడకు పెట్టకుండా దక్షిణానికి తిరిగి మీరు నమస్కారం చేయవలసిన అవసరం రాకుండా రామచంద్రమూర్తి పట్టాభిషేకమూర్తిని ఉంచుకొని ఆ మూర్తి వంక చూసి తులసీ దళాన్ని వేంకటేశ్వరుని పాదాల దగ్గర వేస్తూ ఉండవచ్చు. మీరు ఎవరిని ఆయనకే పడుతోంది అని. సుప్రభాతంలో **'అవనీ తనయా కమనీయకరం'** అని సీతమ్మ తల్లి భర్తగా రామచంద్రమూర్తిగానే వేంకటేశ్వరుడికి. అసలు సుప్రభాతం ప్రారంభం **'కౌసల్యాసుప్రజారామ పూర్వాసంధ్యాప్రవర్తతే! ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవమాహ్నికమ్!!'** రాముణ్ణి విశ్వామిత్రుడు ప్రత్యక్షంగా నిద్రలేపాడు. ఆ శ్లోకంతో ప్రారంభం. ఆ రాముడే వేంకటేశ్వరుడిగా లోపల నిలబడి ఉన్నాడు. ఇప్పటికీ ఆనందనిలయ విమానంలో స్వామివారి ప్రక్కన ఉన్న వేదిక మీద రామచంద్రమూర్తి యొక్క మూర్తి ఉంది. త్రిభంగి స్వరూపంగా కోదండం పట్టుకొని ఉంటాడు. ఊరేగింపుకు బయటికి వస్తూ ఉంటాడు. కాబట్టి వేంకటేశ్వరుడే రాముడు. చూడగలిగి పూజ చేస్తే మంచిది. కాదు మాంసనేత్రంతో కూడా అలా చూసి చేయాలని ఉంది అంటారా తప్పు అనను. పట్టాభిషేక మూర్తిని ఒక చోట పెట్టుకోండి. ఆయన వంక చూస్తూ ఈయన పాదాలమీద తులసీదళం వేయండి. సంప్రదాయానికీ భంగం రాదు. మనస్సులో కోరిక తీరడానికీ ఇబ్బంది రాదు. అలా పూజామందిరాన్ని నిర్వహించుకోండి.

# 31న రెండు జిల్లా మన్యం బంద్‌ను జయప్రదం చేయండి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మార్చి 24వ తేదీన అసెంబ్లీలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదివాసీల కు వ్యతిరేకంగా అభివృద్ధి చెందిన బిసి బోయ వాల్మీకులను,బెంతు ఒరియా కులాలను ఎస్టీలో చేరుస్తూ చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31 న రేపు జరుగు మన్యం బంద్ ను జయప్రదం చేయాలని బీజేపీ పార్టీ నాయకుల, కార్యకర్తలకు, ఆదివాసీ ప్రజలకు, ఆదివాసీ మేధావులకు బంద్ కు సంపూర్ణ మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని కోరుచున్నాం.

ఆదివాసుల హక్కులను హరిస్తున్న వైసీపీ ప్రభుత్వ నిర్ణయాన్ని గట్టిగా తిప్పి కొట్టుటకు ఆదివాసుల శక్తి సత్తా చాటాలని, బంద్ లో పార్టీలకు అతీతంగా పాల్గొని ఆదివాసీ విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, సంస్థలు, ప్రజా సంఘాలు, భావసారూప్యత వ్యక్తులు, మేధావులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు,రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు,రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బోనంగి బాలయ్య దొర, కదుళ్ళు శ్రీనివాసు,జిల్లా గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు మూర్తి,శివ,శ్రీను,గొర్ల సోమేశ్, మండల గిరిజన మోర్చా నాయకులు సాగేని బాలకృష్ణ, వసూపతి శ్రీను మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలుష్య కోరల్లో చిక్కుకున్న తాడి గ్రామ తరలింపును గాలికి వదిలేసిన ఎమ్మెల్యే అదీప్ రాజు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడలో బుధవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పెందుర్తి ఎమ్మెల్యే అది ప్ రాజ్ ప్రజా సమస్యలను, కాలుష్య కోరల్లో చిక్కుకున్న దాడి గ్రామ తరలింపును గాలికి వదిలేసారని విమర్శించారు తాడి గ్రామాన్ని 15 రోజుల్లో తరలిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వాగ్దానం చేసి నేటికీ సంవత్సరాలు గడుస్తున్న కనీసం సమస్యను ప్రస్తావించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,75% స్థానికులకు నిర్వాసితులకు ఉపాధి కల్పిస్తానని వాగ్దానం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అధిక లోడు బొగ్గుతో వాహనాలు నడుస్తున్న వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఫార్మా యాజమాన్యాలతో ఎమ్మెల్యే కుమ్మక్క అవడం వలన స్థానిక నిర్వాసితులకు ఉపాధి లేకుండా పోయిందని కాలుష్యంతో మండల ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. బొగ్గు లారీలను అదుపు చేయాలని అధిక లోడు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 14 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ శ్రీ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పీ.ఎస్., వారిలి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మార్చి 28న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు (T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరియు క్రైమ్ బీట్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 298 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 14 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి NDPS Act నందు ఒక కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి 66 kgల గంజాయి స్వాధీనం చేసుకున్నారు మరియు అక్రమ మద్యం కలిగిన ఇద్దరిని అరెస్టు చేసి రెండు కేసులు నమోదు చేసి 3.24 లీటర్ల అక్రమమద్యం స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 42 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 11 కేసులు నమోదు చేయబడ్డాయి.ఆటో వైలేషన్ కేసులు 59, ఆర్టీసీ వైలేషన్ కేసులు 01 నమోదు చేశారు,ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 692 కేసులు నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా ?? యాప్ పట్ల అవగాహన కల్పించి, 111 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

G-20 అంతర్జాతీయ సదస్సు ప్రాంగణం వద్దా , ఎయిర్పోర్ట్ వద్దా, సదస్సుకు హాజరగు ప్రతినిధులకు వసతి కల్పించే హోటళ్ల వద్దా స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తూ, G-20 ప్రతినిధులు ప్రయాణించు మార్గాలలో రూట్ బందో బస్తులతో పాటూ వి.ఐ.పిలు ప్రయాణించు రహదారులూ, సదస్సు వద్దా పూర్తి నిఘాతో ఏ.ఎస్.సి ,ఆర్.ఓ.పి లను నిర్వహిస్తున్నారు

నగరానికి విచ్చేయనున్న పలు దేశాల G-20 ప్రతినిధులు, ప్రముఖుల కోసం ఇప్పటికే పోలీసు సిబ్బందితో నిరంతర నిఘాతో, అన్ని భద్రతా చర్యలు చేపట్టడం జరిగినది.

# అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ 10వ సాధారణ సమావేశం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ బుధవారం 10వ సాధారణ సమావేశం మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పలకా యశోద రవి అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ అనకాపల్లి పరిపాల భవనం నందు జరిగిన ఈ సమావేశంలో చైర్మన్, కమిటీ సభ్యులు పలు సమస్యలపై చర్చించి కొన్ని తీర్మానాలను చేశారు.

మార్కెట్ యార్డు నందు భవనంపై సోలార్ రూఫ్ ప్యానల్ ఏర్పాటుచేసి విద్యుత్తును మార్కెట్లకు ఉపయోగిం చుకునే నిమిత్తం ప్రతిపాదన, 2023 - 2024 వార్షిక బడ్జెట్ అంచనాలను ఆమోదించి కమిషనర్ సంచాలకులు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ గుంటూరు పంపుట తీర్మానాలు సభ్యుల ఆమోదించారు. ఈ సందర్భంగా. కొలగార్లకు, కళాశీలకు రెండు జతలు యూనిఫారంను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో. మార్కెట్ కమిటీ కార్యదర్శి. డి శకుంతల, ఉపాధ్యక్షులు కరక సోమునాయుడు, కమిటీ సభ్యులు. నీటి పల్లి లక్ష్మి, మత్రిపల్లి శోభ, బొబ్బిలి శ్యామల, ఈగల నూకరత్నం, దాడి తులసి కుమారి, బొడ్డు అచ్చి రాజు, పిట్టా అప్పల రాజు, తెగపల్లి నాగ సంతోష్ కుమార్, దాటి కుమార్ వరాహ కృష్ణ, ఒమ్మి మోది బాబు, కొణతాల విజయ్ కుమారి, గుండా రమేష్ గుప్తా, గొంతుల శివ, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రజక కాలనీలో 70 లక్షల ఎంపీ నిధులతో సామాజిక భవనం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణం జి వి యం సి 80 వ వార్డ్ లో గల రజక కాలనీలో సామాజిక భవనం నిర్మించేందుకు ఎంపీ లాండ్స్ నుండి 70 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు, స్థానిక కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ స్థానిక ప్రజలు నాయకుల విజ్ఞప్తి మేరకు అన్ని వసతులతో ఒక సామాజిక భవన నిర్మాణానికి ఎంపీ డాక్టర్ బి.వి. సత్యవతి.ఎంపి నిధులు 70 లక్షలు విడుదల చూసారు. రజక సామాజిక వర్గా నికి ,మధ్య తరగతి కుటుంబాలకు చెందిన తమకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా సామాజిక భవన నిర్మాణానికి ఇచ్చినమాట ప్రకారం నిధులు మంజూరు చేసిన పార్ల మెంట్ సభ్యురాలు తమ ప్రియతమ వైద్యురాలు సత్యవతి విష్ణుమూర్తికి రజక కుల సంఘాల నాయకులు , మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

# 11 వార్డులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 11 వ వార్డు టీడీపి అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో ఆరిలోవ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీహరి నగర్, కైలాస నగర్ ఏరియాలో జెండా ఆవిష్కరణ చేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ముదీ అప్పారావు, కృష్ణంరాజు, సూర్యనారాయణ, ఆదినారాయణ రాజు, లింగం సత్యనారాయణ, కాలేశా, నమ్మి గణేష్, కడుపుట్ల చిన్నారావు, కోరాడ అప్పలనాయుడు, బోయ శ్రీను, పచ్చిపాల శ్రీను, , జానీ, అప్పారావు, కిషోర్, కొల్లి ఎరాజీ రావు, లోడగల రమణ, కలగల శ్రీను, మహిళా నాయకురాలు సత్యవతి, జయ, రేఖ జ్యోతి, మజ్జి లక్ష్మి, చందక లలిత, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా టిడిపి 41 వ ఆవిర్భావ దినోత్సవం




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశ్వావిఖ్యాత నట సర్వభోమా పద్మశ్రీ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 12 వ వార్డు, 9 వ వార్డు లలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 12 వ వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, 9 వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ తెలుగుదేశం పార్టీ జెండా ఎగురావేసి కార్యకర్తలకు మితాయిలు తినిపించారు. ఈ కార్యక్రమం లో 12, 9 వార్డు ల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరంజీవినీ మర్యాదపూర్వకంగా కలిసిన భీమర శెట్టి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎమ్మెల్సీగా ఎన్నికైన వేపాడ చిరంజీవిరావును రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు అభినందించారు. ఆయనతోపాటు పలువురు తెలుగుదేశం నాయకులు చిరంజీవినీ పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

# పరవాడలో ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** 41వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పరవాడలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి బండారు సత్య నారాయణమూర్తి ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి. పార్టీ జండా ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 41 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందకరమని అన్నారు ఎన్నో సంక్షేమ పథకాలు నిర్వహించిన పార్టీ టిడిపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు, అట్ట సన్యాసి అప్పారావు, మండల టిడిపి అధ్యక్షులు చిన్న, మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చిన్న అక్కునాయుడు, పైల రామచంద్రరావు, పైల బుజ్జి, మండల మహిళా అధ్యక్షురాలు పైల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ సిగ్నల్స్ రాకతో గ్రామాల్లో ఆనంద హేల



**పార్వతీపురం/కురుపాం, (విశాఖ సమాచారమ్):** ఎన్నాళ్లుగానో ఎదురు చూసారు... మొబైల్ సిగ్నల్స్ రావడం కలగా మిగులుతుంది అనుకున్నారు.. గ్రామంలో ఈ మూల.. ఆ మూల.. లేదా ఆ చెట్టు ... ఈ చెట్టు ... వెదికి ఎక్కడో వచ్చే సిగ్నల్ కోసం ఫోన్ కొనుక్కుని ఇంట్లో మాకూ మొబైల్ టచ్ ఫోన్ ఉందని చెప్పుకుని సంతోషించే వారు. మరి ఇప్పుడు గ్రామంలోనే మొబైల్ టవర్... ఆశ్చర్యం... కలా? నిజమా ? ఇంట్లో ఏ మూల కూర్చున్నా నిండుగా ఫోన్ సిగ్నల్.. డేటా ఎలా ఉపయోగించాలో తెలియని స్థితి నుండి డేటా ఎంత వేగంగా అయిపోతుందో తెలియని స్థితి. రంగుపురం, పెళ్ళివలస గిరిజన గ్రామాలు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలంలో కుగ్రామాలు. మొబైల్ సిగ్నల్స్, నెట్ వర్క్ అంటే అయోమయంలో ఉండే గ్రామాలు... అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ చేయాలంటే నిస్సహాయ స్థితి. అటువంటి గ్రామాలకు ఈ రోజు గ్రామాల్లోనే మొబైల్ టవర్లు వచ్చాయి. ఇంట్లో పిల్లాజల్లా మొబైల్ లో వారికి కావలసిన సమాచారం తెలుసుకుంటున్నారు. ఎటువంటి అత్యవసర పరిస్థితి అయినా భయపడాల్సిన పరిస్థితి లేక ధీమాగా ఉన్నారు.

రెండు గ్రామాల్లో ఆనందం తొనికిసలాడుతుంది. రంగుపురం గ్రామానికి చెందిన పూల దాలమ్మ నిరక్షరాస్య మహిళ. అయినా గ్రామానికి మొబైల్ సిగ్నల్స్ వచ్చాయంటే ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సిగ్నల్స్ లేక పింఛను చెల్లింపులు కార్యక్రమానికి చెట్టూపుట్టా తిరిగే పరిస్థితిలో మార్పు వచ్చిందని అన్నారు.

అంగన్వాడీ కార్యకర్త సుబ్బమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న యాప్ లలో వివరాలు నమోదు చేయడంలో అవస్థలు తప్పాయన్నారు.

గ్రామ యువకుడు నిమ్మ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలకు బయో మెట్రిక్ వేయడానికి కొండలు ఎక్కేవాళ్లం. సిగ్నల్ దొరికితే ఆనందం. ఒక్కోసారి రాత్రి కూడా ప్రయత్నించే వాళ్ళం. ఇప్పుడు మాటా... పాటా.. ఆధార్ అప్ డేట్ అన్ని గ్రామంలోనే చేసుకునే పరిస్థితి.

వీడియో కాల్ ... ఒక్కొక్కరి ఆనందం ఒక్కో రకంగా ఉంది. ఇప్పుడు వీడియో కాల్ కూడా చేయగలుగుతున్నాం అంటుంది కొండగొర్రె రూత్. గతంలో ఎమర్జెన్సీ కాల్ అన్నా లేదు. ఎమర్జెన్సీ అంటే భయం.. ఒక 108, అంబులెన్స్.. ఇలా ఒకటేమిటి దేనికి కాల్ చెద్దామన్నా నో సిగ్నల్స్. ఇప్పుడు సిగ్నల్స్ పుష్కలం. వీడియో కాల్ చేస్తున్నాం. ఇన్ స్టాగ్రామ్, యూ ట్యూబ్ ఇలా అందుబాటులో ఉన్న అన్ని యాప్ లు వినియోగించ గలుగుతున్నాం అంటున్నారు.

గ్రామ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ (సి.హెచ్.డబ్ల్యు) ఆరికి కళావతి మాట్లాడుతూ యాప్ లలో వివరాలు నమోదుకు హాయిగా ఉందన్నారు.

గ్రామ వాలంటీర్ లీలా రాణి మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ, ఇతర పనులకు సిగ్నల్స్ కోసం రిజర్వు మామిడి పరిగెట్టేవాళ్ళం. ఇప్పుడు ఆ కష్టాలు తప్పాయి. గ్రామంలోనే ఎక్కడైనా, ఏ మూలనైనా సిగ్నల్స్ అందుతున్నాయి. మా జీవితాలను మార్చనుంది. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అన్నారు.

జిల్లాలో 182 మొబైల్ టవర్ల నిర్మాణానికి కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ అనుమతించిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఎయిర్ టెల్ 36, బి.ఎస్.ఎన్.ఎల్ 73, జియో 75 టవర్ల నిర్మాణానికి కేటాయించారని చెప్పారు. జియో ప్రస్తుతం 72 ప్రదేశాల్లో నిర్మాణాలు చేపట్టనున్నదని అన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ గిరిజన ప్రాంతాల్లో రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆయన పేర్కొన్నారు. జియో ఇప్పటికే నాలుగు టవర్లను అందుబాటులోకి తీసుకువచ్చిందని జూన్ నాటికి 40 టవర్లు సిద్ధం చేస్తుందని ఆయన చెప్పారు. ఎయిర్ టెల్ ఎప్రిల్ నాటికి 23 టవర్లు సిద్ధం చేస్తుందని ఆయన అన్నారు. మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో 47 ప్రదేశాల్లో ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం క్రింద అటవీ క్లియరెన్స్ అనుమతులు మంజూరు చేశామని తెలిపారు.

# అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లాలో పదో తరగతి పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. బుధవారం విశాఖపట్నం కలెక్టరేట్ నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్.. పదో తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు ఆస్కారం లేకుండా పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు సూచనలు చేశారు. వీసీ అనంతరం జాయింట్ కలెక్టర్ ఇలక్కియ అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, పోలీస్, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరీక్షలను నిర్వహించాలని సూచించారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రెగ్యులర్ ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ (ఎస్ఎస్సీ, ఇంటర్మీడియెట్) పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గరి నుంచి జవాబు పత్రాలను తిరిగి పంపేవరకు ప్రతి విషయంలోనూ జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు సమస్యలు లేకుండా చూడాలన్నారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాసేందుకు వీలుగా అవసరం మేరకు ఆర్టీసీ సర్వీసులు నడపాలని.. అదే విధంగా హాల్ టికెట్ చూపి, ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్వీవీ సత్యనారాయణ, ఆర్జేడీ జి.నాగమణి, డీఈవో కేఎన్వీఎస్ అన్నపూర్ణ, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకటరావు, డీఎంహెచ్వో డా. ఆర్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూటొక్క జిల్లాల అందగాడు నూతన ప్రసాద్ వర్ధంతి. (మార్చి 30)



తెలుగు చలన చిత్ర చరిత్రలో నూతన ప్రసాద్ ది ఒక ప్రత్యేక స్థానం. విభిన్నమైన మేనరిజమ్ తో తనకు ఒక గుర్తింపును సంపాదించుకున్నారు నూతన ప్రసాద్. నూటొక్క జిల్లాల అందగాడు గా తెలుగు ప్రేక్షకులకు గుర్తుండి పోయారు వీరు. వీరి అసలు పేరు తదినాథ వర ప్రసాద్. 1970 వ, 80 వ దశకంలో తెలుగు సినీ రంగంలో ప్రసిద్ధి చెందిన హాస్య నటుడు, ప్రతి నాయకుడు. "'కొట్టదేవుడండీ, కొంగొత్త దేవుడండీ' అంటూ బాపు రమణలు రూపొందించిన 'రాజాధిరాజా' చిత్రంలో నేను పోషించిన సైతాన్ పాత్ర నటుడిగా నాకెంతో తృప్తి నిచ్చిన పాత్ర" అంటారు నూతన ప్రసాద్. వీరు 12 డిసెంబర్ 1945 న కైకలూరు లో జన్మించారు. బందరులో ఐ టి ఐ చదివి నాగార్జున సాగర్, హైదరాబాద్ లో చిన్న, చిన్న ఉద్యోగాలు చేసి ఎచ్. ఎ.ఎల్ లో సెటిలయ్యారు. ఆ సమయంలోనే నటులు, దర్శకులు భాను ప్రకాష్ తో పరిచయం కావడం తో రంగస్థలం పై సుడిగాలి, గాలివాన, వలయం, కెరటాలు వంటి నాటకాల్లోనూ, నాటక రంగ ప్రయోక్త ఎ. అర్. కృష్ణ దర్శకత్వంలో 'మాలపిల్ల' నాటకం 101 సార్లు ప్రదర్శించారు నూటొక్క జిల్లాల అందగాడు. బాపు దర్శకత్వం వహించిన 'అందాల రాముడు' చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసి 'ముత్యాల ముగ్గు' లో నిత్య పెళ్ళికొడుకు లా వేషం వేసి ఆ పైన వేజెళ్ళ సత్యనారాయణ 'చలి చీమలు' చిత్రంతో నూతన ప్రసాద్ గా మారి నూటొక్క జిల్లా అందగాడిగా ప్రసిద్ధి పొందారు. అప్పటి నుండి భానుమతి భర్తగా 'బామ్మ బాట-బంగారు బాట' చిత్రం వరకు 365 చిత్రాల్లో నటించారు. ఆ చిత్రం షూటింగ్ సమయంలో ఏక్సిడెంట్ కావడంతో కొంతకాలం విశ్రాంతి తీసుకుని ఆ తర్వాత దాదాపు 112 చిత్రాల్లో నటించారు. వీరు దాదాపు 20 చిత్రాల్లో జడ్జి పాత్రను పోషించారు. అదొక రికార్డ్. 'సంసారం ఒక చదరంగం' లో ఎడ్మండ్ శామ్యూల్ విలక్షణమైన హాస్యాన్ని అందించారు. విజయ బాపినీడు చిత్రం 'పట్నం వచ్చిన పతివ్రతలు' లో పోలీస్ ఆఫీసర్ గా 'దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉంది' అన్న డైలాగ్ బాగా ఫేమస్ అయ్యింది. విజయ,బొట్టు కాటుక, కాయ్ రాజా కాయ్, వసుంధర వంటి చిత్రాల్లో ప్రత్యేకించి 'ఇంటింటి రామాయణం' లో పాత్ర తొలి సంవత్సరాల్లో ఎంతో పేరు తెచ్చిపెట్టాయి. పరమ కర్కోటకుడు గా, బ్రోకర్ గా, 'పూజకు పనికిరాని పువ్వు' చిత్రంలో మూర్ఖత్వం, ప్రేమ, సెంటి మెంట్ నిండిన పాత్రలో 'అహనా పెళ్ళంటా' చిత్రంలో ప్రదర్శించిన నటన అపూర్వం. 'ఆఖరి పోరాటం' చిత్రంలో కేంద్ర మంత్రి గా అమ్రిష్ పురి తో పోటీ పడి నటించారు. సుందరి సుబ్బారావు (1984), ప్రజాస్వామ్యం, నవ భారతము, వసుంధర చిత్రాల్లో వీరి నటనకు గానూ రాష్ట్ర ప్రభుత్వం నుండి నంది పురస్కారం అందుకున్నారు. అక్కినేని, నాగార్జున కాంబినేషన్ లో వచ్చిన 'కలెక్టర్ గారి అబ్బాయి' చిత్రంలో ప్రతి నాయకునిగా ఆ ఇద్దరి తో పోటీపడి నటించడం చెప్పుకో తగ్గ విశేషం. కె రాఘవేంద్ర రాయ్ 'అగ్గి పర్వతం', దాసరి 'తిరుగుబాటు', ఇ.వి.వి 'అబ్బాయి గారు' వంటి చిత్రాల్లో వెరైటీ పాత్రలు పోషించారు. నేరాలు ఘోరాలు, హ్యాట్సాఫ్ వంటి కార్యక్రమాల ద్వారా బుల్లి తెర ప్రేక్షకులకు దగ్గరయ్యారు. కొంతకాలం సాంస్కృతిక కేంద్రమైన రవీంద్ర భారతికి కార్యదర్శిగా పనిచేశారు. 2005 లో వీరికి ఎన్టీఆర్ పురస్కారం లభించింది. వీరు అనారోగ్యంతో మార్చి 30, 2011 న కన్నుమూశారు.

**డా. జె. వి. ప్రమోద్ కుమార్**
**పైడిమెట్ట, 9490833108.**

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తో కలసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా కలెక్టర్లతో బుధ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు మొత్తం 8 రోజులు జరుగుతాయని, ప్రతి రోజూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతుందని ఆయన వివరించారు. పదవ తరగతి పరీక్షలు ప్రాముఖ్యత కలిగి ఉందని, అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్.టి.సిలో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. పక్కా కార్యాచరణ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 210 పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఆయన తెలిపారు. 5,272 మంది బాలురు, 5,442 మంది బాలికలు రెగ్యులర్ విద్యార్థులుగా, 70 మంది ప్రైవేట్ విద్యార్థులు వెరసి 10,784 మంది విద్యార్థులు జిల్లాలో పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు. ఏపి ఓపెన్ స్కూల్ పదవ తరగతి పరీక్షలకు 6 కేంద్రాలు, ఇంటర్ పరీక్షలకు 2 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 751 మంది పదవ తరగతి, 479 మంది ఇంటర్ పరీక్షలు రాస్తారని ఆయన చెప్పారు. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామని, 650 మంది ఇన్విజిలేటర్లను, 12 మంది రూట్ అధికారులను, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని వివరించారు. పరీక్షా కేంద్రాలకు కిలో మీటర్ దూరం పరిధిలో జెరాక్స్ దుకాణాలు మూసి వేయాలని ఆయన ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాలలో పూర్తి స్థాయిలో బెంచీలు, టేబుల్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని రూట్ లలో ఆర్.టి.సి బస్సులను విధిగా నడపాలని ప్రజా రవాణా అధికారిని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన బందో బస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ ఎ.సుభాష్, జిల్లా వైద్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి సి.మల్లిఖార్జున రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, ఉప విద్యా శాఖ అధికారి పి.బ్రహ్మాజీ రావు, పోస్టల్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ వర్గీకరణ కమిషన్ గడువుపొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 29: వెనుకబడిన కులాల (ఓబీసీలు) వర్గీకరణ కోసం నియమించిన రోహిణి కమిషన్ కాలపరిమితిని ఈ ఏడాది జూలై 31 వరకు పొడిగించినట్లు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి శ్రీ వీరేంద్ర కుమార్ వెల్లడించారు. ఓబీసీ వర్గీకరణ కోసం నియమించిన రోహిణి కమిషన్ కాలపరిమితిని పొడిగించారా? కమిషన్ కోరకుండానేగడువు పొడిగించడానికి కారణాలేమిటి? ఇప్పటివరకు ఎన్ని పర్యాయాలు కమిషన్ కాలపరిమితిని పొడిగించారు? రోహిణి కమిషన్ పనిని ఎప్పటికి పూర్తి చేసి నివేదిక సమర్పిస్తుందని రాజ్యసభలో విజయ సాయి రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ కోవిడ్ మహమ్మారి ప్రభావంతో దేశవ్యాప్త ఆంక్షల కారణంగా కమిషన్ నిర్ణీత గడువులోగా పని పూర్తి చేయలేక పోవడంతో ప్రభుత్వం కాలపరిమితిని పొడిగించిందని మంత్రి తెలిపారు.

కమిషన్ పదవీకాలం ఇప్పటివరకు 14సార్లు పొడిగించినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం కేంద్రం వద్దనున్న ఓబీసీ జాబితాలో వర్గీకరణకు సంబంధించి నెలకొన్న సందిగ్ధతనునివృత్తి చేసుకునిజాబితాను పూర్తిస్థాయిలో ఖరారు చేసేందుకు కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో కలిసి పనిచేస్తోంది.ఈ పని పూర్తికావడానికి సమయం పడుతుందని మంత్రి తెలిపారు. నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడే రోహిణి కమిషన్పనిచేస్తోందని, కమిషన్ పదవీ కాలపరిమితి ఈ ఏడాది జూలై 31 వరకు ఉందని మంత్రి తెలిపారు.


Flu Alert H3N2 ఇన్‌ఫ్లూయెంజా



♦ కోవిడ్-19లాగా ఉంటుంది.
♦ ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.
ఇన్‌ఫ్లూయంజా-ఎ సబ్‌టైప్ H3N2

లక్షణాలు
♦ గొంతునొప్పి
♦ జ్వరం 3-5 రోజులు
♦ దగ్గు 3 వారాలు
♦ ఆయాసం (కొద్దిమందిలో)
♦ చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :
♦ హ్యాండ్‌వాష్
♦ ఫేస్‌మాస్క్
♦ గుంపులకు దూరంగా ఉండాలి.
♦ తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
♦ ఎక్కువ నీరు తాగాలి.
♦ జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెటమాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.



చేయకూడనివి
♦ షేక్‌హ్యాండ్ ఇవ్వరాదు.
♦ పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
♦ యాంటిబయాటిక్స్ & మెడిసిన్
డాక్టర్‌ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.




జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్:9705432038,7000164898,8885834586

## బెలగాంలో గ్రంథాలయం ప్రారంభించిన అలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం, బెలగాం ప్రాంతలో గల గ్రంథాలయంలో అదనపు సౌకర్యాలను పెంపొందించి నేడు వాటిని ప్రారంభం చేసే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు చేతులు మీదుగా గ్రంధాలయం భవనం ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటును అందివ్వడం జరిగినది. గ్రంథాలయంలో అవసరం అయిన అదనపు కుర్చీలు, బెంచీలతో పాటు పోటీ పరీక్షల, నవలలు, కథలు పుస్తకాలును పురపాలక సంఘం నిధులతో సమకూర్చి పాఠకులకు, యువతకు ఇబ్బంది లేకుండా గ్రంధాలయం వసతులు పెంపొందించడం జరిగింది. ఈ గ్రంధాలయంలో ఇంకా ఏమైనా అవసరం పడితే వాటిని కూడా తప్పక సమకూర్చడం జరుగుతుంది అని అలానే అదనంగా గాలి ఫంకాలు కూడా ఏర్పాటు చేయడం జరుగును అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్వతీపురం అర్బన్ మరియు రూరల్ ప్రాంతాల నుంచి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే యువత అంతా కూడా ఈ గ్రంథాలయాన్ని చక్కగా వినియోగించుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపు ఇస్తూ అలానే పెద్దలు, పాఠకులు కూడా ఈ గ్రంథాలయాన్ని చక్కగా ఉపయోగించు కుంటారు అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రామ అప్పల నాయుడు, అధికారులు, కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, పాఠకులు, మున్సిపల్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విక్టోరియా గోషా ఆసుపత్రిలో విజయవంతంగా 10రూపాయలకే భోజనాలు పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాల్తేర్ రాయల్స్ రౌండ్ టేబుల్356 సంస్థ సభ్యులు, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో 10 రూపాయలకే పేషెంట్ల అటెండర్స్కు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారు. నెల రోజులుగా రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు CLAGAR-WALA జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, గోషా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న భోజనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భోజనాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లీడర్ పేపర్ వ్యవస్థాపకులు వి.వి. రమణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ, దూర ప్రాంతాల నుండి వచ్చిన పేషంట్ల సహాయకులకు ఈ విధంగా భోజనాలు అందించడం, అది 10రూపాయలకు మాత్రమే సర్వీస్ చేయడం చాలా అభినందనీయమని, ఈ నారాయణ సేవలో పాల్గొంటున్నా, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులకు, వివేకానంద సంస్థ వారికి, సంస్థ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## జీడి మామిడి రైతులకు గిట్టు ధర నిర్ణయించాలి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండలం అజయ పురం గ్రామం గిరిజన జీడి మామిడి రైతులు సమావేశం జరిగింది. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు మాట్లాడుతూ రావికమతం మండలంలో 13 పంచాయతీలు 3000 ఎకరాలు 5000 మంది జీడిమామిడి రైతులు జీడి తోటలపై ఆధారపడి జీవిస్తున్నారు. వీటిలో ప్రధానంగా గిరిజనులు Rofr పట్టాలు 800 మందికి ఇచ్చారు. బ్యాంకు రుణాలు ఇవ్వకపోవడంతో జీడి మామిడి తోటలు పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారస్తులు వద్ద అధిక వడ్డీలతో అప్పులు చేసి జీడి తోటలకు పెట్టుబడి పెట్టారు . నేడు చేతికొచ్చిన జీడీ పిక్కలు తక్కువ రేట్లకు దళారుచేతులకే అమ్ముతున్నారు . నేడు ప్రభుత్వము రైతు భరోసా కేంద్రాల ద్వారా 80 కేజీలు బస్తా 16000 రూపాయలు మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రాల ద్వారా కేజీ 200 రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలని జీడిమామిడి రైతు కు ప్రభుత్వం మద్దతూ ధర ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి p. చంద్రయ్య, పి విజయ్ కుమార్ జీడి మామిడి రైతులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలలో తెలుగుదేశం కార్యకర్తలు సైనికులు ల పనిచేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతిపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం ఇంచార్జ్ బొబ్బిలి చిరంజీవిలు మాజీ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ముందుగా పాలాభిషేకం చేసి, పూలమాలలు చేశారు. అనంతరము తెలుగుదేశం పార్టీ నాయకులూ, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంబరాలుగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ద్వారపు రెడ్డి జగదీష్ మాట్లాడుతూ తెలుగు ఆత్మగౌరవాన్ని నలుదిశలకూ చాటిన పార్టీ ప్రజల కోసం పరితపించే పార్టీ భావితరాల భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేసే పార్టీ తెలుగుదేశంఅన్నారు.బుధవారం మన తెలుగుదేశం పార్టీ 41వ సంవత్సరాలు పూర్తి చేసుకోని 42వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తెలుగుజాతికి అండ తెలుగుదేశంపార్టీ జెండా తెలుగుదేశంపార్టీకి బలం, బలగం వెన్నుచూపని కార్యకర్తలు, అభిమానులేఅని కొనియాడారు.41 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తొన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, తెలుగు ప్రజలందరికి, పసుపు సైనికులకు, అందరికీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు .

అదేవిధంగా తెలుగునాట ఒక అద్భుతం ఆవిష్కరమైన రోజు మార్చి 29 1982.అని తెలిపారు.తెలుగువారి ఆరాధ్య దైవం, వెండితెర వేల్పు నందమూరి తారక రామారావు రాజకీయ రంగ ప్రవేశం చేసి పార్టీని స్థాపించిన రోజుఅన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లో కొత్త రాజకీయ అధ్యయానికి ఎన్టీఆర్ నాంది పలికారు తెలిపారు.నేను తెలుగువాడిని నాది తెలుగుదేశం అని ఆనాడు ఎన్టీఆర్ చేసిన సింహగర్జన తెలుగునాట ప్రతిధ్వనించి, రాజకీయ ప్రకంపనలో సృష్టించిందని అన్నారు. అదే కాక నాడు పరిపాలన అంటే ఏమిటో, ప్రభుత్వం అంటే ఏమిటో అని సామాన్యులకు కనీసం తెలియని పరిస్థితి. బడుగు, బలహీన వర్గాలు కనీసం తమ ఓటు హక్కును కూడా వినియోగించుకోలేని పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.అప్పటి పరిపాలనలో పాలకులు ప్రజలను అజ్ఞానం, అంధకారంలోకి నెట్టేశారన్నారుఎటు చూసినా పేదరికం, ఉండడానికి గూడు లేదు. కనీసం తినడానికి మూడు పూటలా తిండి కూడా లేనంతటి, దుర్భర పేదరికం. ఈ దుస్థితి నుంచి కాపాడడానికి ఎవరైనా రాకపోతారా అని ప్రజలు దీనంగా ఎదురుచూస్తున్న రోజులు వచ్చాయన్నారు.

పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అంధకారంలోకి వచ్చిందంటే అది తెలుగుదేశం పట్ల ప్రజలకున్న అచంచల విశ్వాసం ఉందన్నారు.ఎన్టీఆర్ నాయకత్వం పట్ల ప్రజలకున్న నమ్మకం అప్పుడు జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలు ఎన్టీఆర్ కు అడుగడుగునా బ్రహ్మరథం పట్టేవారని, అన్నగా ఆదరించేవారని అన్నారు. తెలుగుదేశం పార్టీ దేశంలో ఎక్కడా లేనివిధంగా మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజల వద్దకు పాలననుతీసుకెళ్ళింది పాలన వికేంద్రీకరణ శ్రీకారం చుట్టింది పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం రెండు వందలకే వ్యవసాయ విద్యుత్తు జనతా వస్త్రాలు మొదలైన సంక్షేమ పథకాలను అమలు చేసింది తెలుగుదేశంపార్టీ కె చెల్లిందన్నారు.దేశానికి పొంది 47 ఆగస్టు స్వతంత్రం రాగా తెలంగాణలో మాత్రం ఎన్టీఆర్ రాకతో నిజమైన స్వతంత్రం వచ్చిందని, తెలంగాణలో పట్టేలు, పట్వారి గ్రామాల్లో రారాజులుగా చలామణి అయ్యేవారని, బడుగు బలహీన వర్గాలపై దౌర్జన్యకాండ సాగించేవారని, ఈ అరాచకానికి చరమగీతమును పాడాలని ఎన్టీఆర్ పట్టేలు, పట్వారి వ్యవస్థలను రద్దుచేసి, విలేజి రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్వో) వ్యవస్థను ప్రవేశపెట్టిన పార్టీ తెలుగుదేశం అంటే అభివృద్ధికి చిరునామాగా మార్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు. నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోరే ప్రజలందరి ప్రభుత్వం వై సి పి.



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రతీ ఒక్క కుటుంభానికి ఆసరాగా నిలిచే మనందరి నాయకులు సీఎం వైయస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించి ఆశీర్వదించండి అని జమదాల గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రజలను కోరారు.పార్వతీపురం నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 191వ రోజున మంగళవారం నాడు పార్వతీపురం మండలం, జమదాల గ్రామంలో వరుసగా 2వ రోజున చేపట్టడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జోగారావు గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకొని వారికి వైసీపీ ప్రభుత్వంలో ఈ మూడున్నరేళ్ళ కాలంలో జరిగిన లబ్ధిని తెలియచేసి వారికి గల సమస్యలను ఏమైనా ఉంటే అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి వారి ముంగిటనే సచివాలయం ఉద్యోగులు సమక్షంలో పరిష్కారానికి చర్యలు తీసుకొని ప్రజలకు గల సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడప గడపణ ప్రజలతో మమేకమై వారిని ఆప్యాయంగా పలకరించి తనను రాష్ట్ర సీఎం వైఎస్ జగన్ మీ ఇంటికి నేరుగా పంపడం జరిగింది అని, మీకు ఉన్న అర్హత మేరకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ సరిగా అందుతున్నదీ లేనిదీ తెలుసుకుని అర్హత కలిగిన ప్రతీ ఒక్క కుటుంభానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడము, అలానే మీకు ఏమైన సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వడం వంటివి ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే తెలుపు తూ మీ అందరినీ సమాన దృక్పథంతో చూస్తూ పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందచేస్తున్న సీఎం వైయస్ జగన్ గారిని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని అందుకు మీరంతా తప్పక ఆశీర్వదించి దీవించాలని కోరడం జరిగినది.గ్రామంలో గడప గడపన ప్రజలు ఎమ్మెల్యే కు ఆప్యాయంగా ఆహ్వానం పలికి హారతులు పడుతూ మనసారా దీవించి ఆశీర్వదించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, ఏఎంసి చైర్పర్సన్ ఎం భాగ్యశ్రీ, మండల పార్టీ అధ్యక్షుడు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, మండల వైసిపి సీనియర్ నాయకులు భీమవరం కృష్ణమూర్తి, బంకపల్లి రామకృష్ణ, సర్పంచ్లు పి సూరిబాబు, జీ రాజు, మండల జే సి ఎస్ కన్వీనర్ బంకపల్లి వాసుదేవరావు, వైసీపీ నాయకులు భూపతి శేఖర్, బంకపల్లి ఉమా, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్దనున్న నందమూరి తారకరామారావు గారి విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో, కార్మిక, కర్షక, బడుగు బలహీవర్గాల శ్రేయస్సు కొరకు పుట్టిందే తెలుగు దేశం జెండా అని అన్నారు.41వ ఏళ్లుగా తెలుగు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీల బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్న కుమారి, రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాద్యక్షులు దనాల విష్ణు చౌదరి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సూరే సతీశ్, టీడీపి నాయకులు పరవాడ సురేష్, కాంద్రెగుల రాజు, సిరసపల్లి సత్తిబాబు, వేగి కృష్ణ, వేదుల బాలాజి, మళ్ళ రాం బుజ్జి, కొరిబిల్లి నాయుడు, కర్రి కళ్యాణ్, ఆళ్ల జగన్, కరణం రమణ, షేక్ రియాజ్, అప్పల రాజు, బెళ్ళన శ్రీనివాసరావు, గణపతి, పెంటకోట వర ప్రసాద్, కనకా రావు, కాంద్రేగుల చిన్నా,టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నలు దిశల చాటిచెప్పిన మహొన్నత వ్యక్తి ఎన్టీఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఒక రాజకీయ పార్టీ ఉండాలని భావించి నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న పార్టీని స్థాపించారని తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ.41 వసంతాలు పూర్తి చేసుకుని 42 వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. నారాయణరావు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదవాడికి కూడు, గుడ్డ, గూడు, అందించాలనే లక్ష్యంతో పార్టీని స్థాపించారు అన్నారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ అని, ఆత్మగౌరవం నినాదంతో తొమ్మిది నెలల్లోనే చైతన్య రథం పై రాష్ట్రవ్యాప్తంగా 90 రోజుల్లో 25 వేల కిలోమీటర్లు పర్యటించి ప్రజల్ని చైతన్యం చేసి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఎన్ టి ఆర్ ది అన్నారు . సినిమా వాళ్లకు రాజకీయాలు ఏమి తెలుసని ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ హేళనకు ఎన్టీఆర్ గట్టి జవాబు ఇచ్చారని 1983 ఎన్నికల్లో 35 లోకసభ స్థానాలు 202 అసెంబ్లీ స్థానాలు గెలుచుకొని సత్తా చాటారని నారాయణరావు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అనేక సంస్కరణలను తీసుకువచ్చారని, ప్రజల వద్దకే పాలన, తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేశారని గ్రామస్థాయికు పాలను తీసుకువెళ్లి అభివృద్ధికి బాటలు వేశారని అటువంటి తెలుగుదేశం పార్టీలో మనమందరం ఉండడం గర్వకారణం అని నారాయణరావు అన్నారు. మే 28వ తేదీన ఎన్టీఆర్ శత వసంతాల వేడుకలు వాడవాడలా నిర్వహించి ఆ మహానుభావుడికి ఘనమైన నివాళులర్పించాలని పార్టీ శ్రేణులకు నారాయణ రావు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో విల్లూరి రమణబాబు కోట్ని రాంబాబు సారిపల్లి శ్రీనివాసరావు పెంటకోట రమణ అయిత అప్పలనారాయణ బుద్ధ కాశీ విశ్వనాథం బుద్ధ విశ్వనాథం పెంటకోట వరప్రసాద్ నాదముని ఫణీంద్ర వి ఎస్ గుప్త పెనుమత్స వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరి కిరణం అగ్రి ఫారెస్ట్ ప్రాజెక్టు కరపత్రం ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలోని మండలాలలో వ్యవసాయ భూమిని పరిపూర్ణంగా ఉపయోగిస్తూ, ఒక క్రమ పద్ధతిలో సేద్యం చేసే దిశగా, రైతులకు దశలవారీగా ఆదాయం పెంపొందిస్తూ, ప్రకృతికి పర్యావరణానికి సేవ చేసే దిశగా గిరి కిరణం సేవా సంఘం ఐక్యరాజ్యసమితి ప్రోత్భలంతో వరల్డ్ బ్యాంక్ వారి ఆర్థిక సహకారంతో అగ్రి ఫారెస్ట్ ప్రాజెక్ట్ (కార్బన్ క్రెడిట్) అనే కార్యక్రమానికి ప్రారంభించడం సంతోషమని కరపత్ర ఆవిష్కరణ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు అన్నారు. తారువ గ్రామంలోని ఉపముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సంస్థ ప్రతినిధులు మంత్రిని కలిసి సంస్థ కార్యాచరణను వివారించారు. అరణ్య ప్రాంతంలో బహుళ జాతి మొక్కలు పెంచడం ద్వారా సమతుల్య వాయువులు ఏర్పడి, వ్యవసాయ క్షేత్రం 100% సేంద్రియ పద్ధతిలో ఉండి పర్యావరణ సమతుల్యత ఉంటుందని, ప్రస్తుత మానవాళికి ఉన్నటువంటి పెనుముప్పు భూతాపన్ని (గ్లోబల్ వార్మింగ్) అరికట్టాలని పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యానికి కృత్రిమ అరణ్యమే శరణ్యమనే దిశగా ఈ సంస్థ తమ కార్యచరణ కొనసాగిస్తుందని, మంత్రి ముత్యాలనాయుడుకి సంస్థ ప్రతినిధులు వివారించారు. ఈ అడవి జాతి వృక్షాలు పెంపకం ద్వారా రైతులకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ సరైన దిశలో వారికి ప్రోత్సాహాన్ని గిరి కిరణం సేవా సంఘం కల్పిస్తుందని సంస్థ అధ్యక్షులు T. వెంకటరమణ, కార్యదర్శి బి.రేవతి తెలియజేశారు.

# తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మునగపాక మండలం తిమ్మరాజుపేటలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు నేతృత్వలో జరిగినఈ కార్యక్రమంలో ముందుగా ఆయన ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి గుండెచప్పుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ వినీలాకాశంలోను రాజకీయాల్లోనూ నెంబర్ వన్ ఎన్టీఆర్ మాత్రమేనని అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే నినాదంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజలలో చైతన్యాన్ని తీసుకు వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో బొడ్డేడ వెంకటరమణ,బొడ్డేడ సతీష్, దంతులూరి సీతారామరాజు,సూరిశెట్టి రాము,



దొడ్డినాగభూషన్ కర్రి గణేశ్,ఆడారి రేణుక, పచ్చి కూర నర్సింగరావు దొరమ్మానాయుడు,పెద అప్పారావు, బాపూనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇవి రోజూ ఖాళీ కడుపుతో తీసుకుంటే.. హైబీపీ కంట్రోల్‌లో ఉంటుంది



హైపర్‌టెన్షన్ ఎన్నో అనర్థాలకు మూల కారణం. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మరణాలకు హై బీపీ కారణమవుతోందని చెబుతున్నాయి. హైపర్‌టెన్షన్ అధిక బరువు, నిద్రలేమి, ఉప్పు అధికంగా తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, ఒత్తిడి, గర్భ నిరోధక మాత్రలు, పైయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడడం.. వంటివి ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు. హైబీపీ కారణంగా గుండె పోటు, కిడ్నీ సమస్యలు, బ్రెయిన్ స్ట్రోక్ లాంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కేవలం మందులు వాడితే.. బీపీ కంట్రోల్‌లో ఉంటుందని చాలా మంది అనుకుంటారు. ఇలాంటి భావన ఉంటే.. మీరు పొరబడినట్లే. మంచి ఎక్సర్‌సైజ్, ఆహార నియమాలు పాటించకపోతే.. హైబీపీ మీ ప్రాణానికే.. డేంజర్‌గా మారుతుంది.

**మిరియాలు..** మిరియాలలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని డాక్టర్ దీక్షా భావ్‌సర్ అన్నారు. మిరియాల్లో.. విటమిన్ ఎ, విటమిన్ సి, ఫ్లేవనాయిడ్ ఎలిమెంట్స్, కాల్షియం, ఐరన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ అధిక మొత్తంలో ఉంటాయి. మన రోజువారీ ఆహారంలో ఒకటి, అర టీస్పూన్ మిరియాల పొడి చేర్చుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. అకస్మాత్తుగా బీపీ పెరిగితే అర గ్లాసు గోరువెచ్చని నీటిలో.. ఒక టీస్పూన్ మిరియాల పొడి కలిపి తీసుకుంటే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది.

**ఉసిరి..** ఉసిరి తినడానికి కాస్త వగరుగా ఉన్నా.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిలో విటమిన్ 'సి' అధికంగా ఉంటుంది. ఇదిని శరీరంలో జీర్ణశక్తిని పెంచడమే కాకుండా.. డయాబెటిస్, హైపర్‌టెన్షన్‌ను కంట్లోల్‌లో ఉంచుతుంది. ముఖ్యంగా ఉసిరిలో అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. మీరు హైపర్‌టెన్షన్‌తో బాధపడుతుంటే.. ఉదయం ఖాళీ కడుపుతో రెండు ఉసిరి కాయలు తీసుకోండి, లేకపోతే వాటి రసం తాగండి.

**వెల్లుల్లి..** దీనిలో విటమిన్లు B1, B2, B3, B6, ఫోలేట్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి వంటి పోషకాలెన్నో ఉంటాయి. వెల్లుల్లిని రోజూ తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. శరీరం లోపల రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తిని, నీళ్ల తాగితే హైపర్‌టెన్షన్ లక్షణాలు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయి పెరిగి, తద్వారా రక్తనాళాలు రిలాక్స్ అవుతాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

నల్ల కిస్‌మిస్..

నల్ల కిస్‌మిస్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది క్రమం తప్పకుండా తీసుకుంటే.. మన శరీరంలో సోడియం కంటెంట్ నియంత్రణలోకి వస్తుంది. దీంతో హైపర్‌టెన్షన్ నార్మల్ అవుతుంది. హైబీపీ పేషెంట్స్.. రోజూ ఉదయం.. నానబెట్టిన 5-7 ఎండు నల్ల ద్రాక్షను బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకుంటే మంచిదని అన్నారు.

# వేసవిలో మేకప్ ఎక్కువసేపు ఉండేలా చేయడం ఎలా?



బ్యూటీఫుల్ మేకప్ చేసుకుంటూ క్యూట్ గా కనిపించాలనుకునే చాలా మంది సమ్మర్ సీజన్ లో మేకప్ అంటేనే భయపడతారు. ఎందుకంటే, వేసవిలో దద్దుర్లతో పాటు చెమట కూడా సాధారణం. చాలా సేపు గడిపినప్పుడు మేకప్ చెమట వల్ల పాడైపోతుందేమోనని ఆందోళన చెందుతుంటారు. కాసేపు నడిచిన తర్వాత ముఖంపై మేకప్ చెమట రూపంలో ప్రవహిస్తుంది.

ఇది మీ రూపాన్ని పాడుచేయడమే కాకుండా, క్రమంగా ముఖంపై మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. అదే సమయంలో, వేసవిలో కూడా తేలికపాటి అలంకరణను నిర్వహించడం కష్టం. ఎందుకంటే మనం వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని మేకప్ వేసుకోము. జిడ్డు మరియు కాంబినేషన్ స్కిన్ గురించి చెప్పాలంటే మేకప్ సరిగా చేసుకోకపోతే 15 నిమిషాల్లోనే ముఖంపై ప్యాచ్ లు వస్తాయి.

వేసవిలో ఎదుర్కొనే సాధారణ మేకప్ సమస్యలు కేకీ ఫౌండేషన్స్, స్మడ్జ్ మాస్కరా, స్టెయిన్డ్ లిప్‌స్టిక్‌లు, మెరిసే కాంపాక్ట్ మొదలైనవి. గజిబిజిగా తయారైన మేకప్, చెమటలు పట్టే ముఖం ఎవరికైనా సహజమే. మేకప్ చేయాలి, అయితే ఒత్తిడి మధ్య మేకప్ ఎలా చేయాలో ఆలోచిస్తున్నారా? మీ ఆందోళనలకు పరిష్కారం సమ్మర్ స్వెట్ ప్రూఫ్ మేకప్. ఇక్కడ కొన్ని స్వెట్ ప్రూఫ్ మేకప్ చిట్కాలు ఉన్నాయి.

కొన్ని బేసిక్ టిప్స్ అనుసరించండి ప్రైమర్‌కు ముందు మాయిశ్చరైజర్‌ను అప్లై చేయడం అవసరం మేకప్ యొక్క మొదటి దశ ప్రైమర్. అయితే అంతకంటే ముందు మాయిశ్చరైజర్ వాడాలి. ఈ రోజుల్లో ఇటువంటి జెల్ ఆధారిత మాయిశ్చరైజర్లు చాలా అందుబాటులో ఉన్నాయి. ఇది చర్మాన్ని జిడ్డుగా మార్చకుండా చర్మంలోని తేమను నిలుపుకుంటుంది. ఆ తర్వాత సన్ స్క్రీన్ అప్లై చేయాలి. మీకు కావాలంటే, మీరు మాయిశ్చరైజర్‌తో సన్‌స్క్రీన్‌ను అప్లై చేయవచ్చు. ఇది ఒక ఉత్పత్తిలో రెండు పనులను సులభంగా చేస్తుంది.

సరైన ప్రైమర్ ఉపయోగించండి ముఖానికి మాయిశ్చరైజర్ అప్లై చేసిన తర్వాత, మంచి మొత్తంలో ప్రైమర్ అప్లై చేయండి. ప్రైమర్ మీ మేకప్‌ను ఎక్కువసేపు ఉంచడమే కాదు, దాని కంటే ఎక్కువ చేస్తుంది. ఇది మేకప్ అప్లికేషన్ కోసం మీ ముఖాన్ని సిద్ధం చేస్తుంది. ఆయిల్-ఫ్రీ మరియు హీట్-రెసిస్టెంట్ మేకప్‌ని కలిగి ఉండటానికి మ్యాట్‌ఫైయింగ్ ప్రైమర్‌ని ఉపయోగించడం చాలా సులభమైన మార్గాలలో ఒకటి.

తేలికపాటి లేదా కనిష్ట అలంకరణ అది ఆఫీసు అయినా లేదా ఏదైనా సమావేశమైనా, ప్రతిచోటా తేలికపాటి మేకప్ ధరించండి. ప్రస్తుతానికి ఇది చాలా ముఖ్యం. ఎందుకంటే ఎక్కువ మేకప్ వేసుకోవడం వల్ల మొటిమలు వస్తాయి మరియు విచ్ఛిన్నం సమస్య ప్రారంభమవుతుంది. కాబట్టి వీలైనంత వరకు లైట్ ఫౌండేషన్ లేదా కన్సీలర్ ఉపయోగించండి. ఒక ఉత్పత్తితో ముఖాన్ని ఆధారం చేసుకోవడానికి ప్రయత్నించండి. తీసుకువెళ్లడం కూడా సులభం.

పొడితో మేకప్ సెట్ చేయండి ఫౌండేషన్, కన్సీలర్ మొదలైనవాటిని అప్లై చేసిన తర్వాత, మేకప్ సెట్ చేయడానికి సమయం వచ్చినప్పుడు, పౌడర్ ఉపయోగించండి. మీరు మీ స్కిన్ టోన్ ప్రకారం పౌడర్ అప్లై చేసుకోవచ్చు. ఈ సమయంలో మీరు పౌడర్ బ్లష్‌ను ఉపయోగించకపోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే అప్పుడు రెండు షేడ్స్ కలగలిసి లుక్ చెడగొడతాయి. T-జోన్‌లో లేదా చర్మం ఎక్కువ జిడ్డుగా ఉన్న చోట పొడిని బాగా బ్లెండ్ చేయండి.

హైలైటర్‌ని మర్చిపోవద్దు ప్రతి ఒక్కరూ వేసవిలో మెరిసే, మంచి మరియు సహజమైన చర్మం కలిగి ఉండాలని కోరుకుంటారు. యాంటీ-పెర్స్పిరెంట్ మేకప్ మ్యాట్ ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల మీ ముఖం తక్కువగా మెరిసేలా చేస్తుంది, కాబట్టి మీ ముక్కు, గడ్డం, నుదురు ఎముక మొదలైన వాటిపై హైలైటర్‌ని ఉపయోగించండి.

కంటి అలంకరణను ఇలా చేయండి వేసవిలో కంటి మేకప్ కూడా చెమటతో వ్యాపిస్తుంది. కాబట్టి, మీరు కాజల్‌ను అప్లై చేసినప్పుడు, దానిపై పౌడర్‌ను తాకడం మర్చిపోవద్దు. ఇది మస్కారా వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుంది. అక్కడ వాటర్ ప్రూఫ్ ఐలైనర్ ఉపయోగించండి. ఈ రెండు మేకప్ ఉత్పత్తులతో మీ కంటి అలంకరణను పూర్తి చేయడానికి ప్రయత్నించండి. మెరిసే ఐషాడో లేదా ఇతర రంగులు సులభంగా వ్యాప్తి చెందుతాయి. కాబట్టి దానిని వర్తించకుండా ఉండండి.

పారదర్శక ఐషాడో చీకటి, లోతైన ఐషాడోల అందం మెచ్చుకోదగినది. కానీ వేసవిలో ఇది కొంచెం ఎక్కువగా ఉంటుంది. మీ వేసవి అలంకరణను మృదువుగా చేయడానికి, పారదర్శక, నీలిరంగు షేడ్స్ ఉపయోగించండి. ప్రకాశవంతమైన షేడ్స్ వేసవికి సరైనవి.

లిప్‌స్టిక్‌ను దరఖాస్తు చేయడానికి సరైన మార్గం పెదవుల చర్మం సూర్యరశ్మికి కూడా హాని కలిగిస్తుంది. వేసవిలో, లిప్‌స్టిక్‌కు బదులుగా లిప్ బామ్ లేదా లిప్ టింట్‌ను అప్లై చేయడం చాలా మంచిది. అయితే లిప్ స్టిక్ కూడా వేసుకోవచ్చు. లిప్‌స్టిక్ పెదవులపై త్వరగా రాకపోతే ముందుగా ప్రైమర్‌ను అప్లై చేయండి. దీని తరువాత, మీరు ఏదైనా రంగు లిప్పిక్కు దరఖాస్తు చేసుకోవచ్చు.

సెట్టింగ్ స్ప్రే మేకప్ యొక్క దీర్ఘాయువు మీరు ఏమి లేదా ఎన్ని మేకప్ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారు అనే దాని కంటే మీరు వాటిని ఎలా ఉపయోగిస్తున్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, మేకప్ పూర్తి చేసిన తర్వాత, సెట్టింగ్ స్ప్రేతో సెట్ చేయడం అవసరం.

# పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ రాకుండా ఉండాలంటే ఇలా చేయండి



ఆర్టరీస్‌లో కొవ్వు నిల్వలు పేరుకుపోవడం వల్ల ఈ పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ సమస్య వస్తుంది. దీనినే అథెరోస్క్లెరోసిస్ అంటారు. అయితే, ఈ సమస్య రావడానికి సరైన నిద్రలేకపోవడం కూడా ఓ కారణమని చెబుతున్నాయి పరిశోధనలు. వీటితో పాటు మరికొన్ని కారణాలు కూడా ఉన్నాయి.

**కారణాలు..** రక్తనాళాల వాపు, చేతులు, కాళ్ళకి గాయం, రేడియేషన్ ఎక్స్‌పోజర్, ధూమపానం, మద్యపానం, కుటుంబ చరిత్ర, హైబీపి, హై కొలెస్ట్రాల్, అధిక బరువు, వర్కౌట్ చేయకపోవడం, రక్తంలో చక్కెర, వీటితో పాటు నిద్రలేకపోవడం.

తక్కువ సమయం నిద్రపోవడం PAD ప్రమాదం పెరిగినట్లుగా చెబుతున్నారు. కాబట్టి కంటి నిండా నిద్ర ఉండేలా చూసుకోవాలని వారు సూచిస్తున్నారు.

**లక్షణాలివే..** పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ అనే సమస్య వస్తే.. కొవ్వు నిల్వల కారణంగా కాళ్ళు, చేతులకి రక్త ప్రసరణ దెబ్బతింటుంది. పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ అనేది కొన్ని లక్షణాలను కూడా సూచిస్తుంది. అవి మెట్లు ఎక్కడం, ఎక్కువగా నడిస్తే నొప్పిగా ఉండడం. కాళ్ళపై చర్మ రంగు మారడం, గోర్లు నిదానంగా పెరగడం, కాలి, పాదాలపై నయం కాని పుండ్లు, చేతుల్లో నొప్పి, తిమ్మిరి, కాళ్ళలో తిమ్మిరి, చల్లగా అనిపించడం, లెగ్ పల్స్ బలహీనంగా మారడం, తుంటి భాగంలో నొప్పి, తిమ్మిరి, చర్మ రంగు మారడం, కాళ్ళపై పుండ్లు, పురుషుల్లో అంగస్తంభన, కాళ్ళపై ఉన్న జుట్టు మారడం.

**సమస్య రాకుండా ఉండేందుకు..** పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ సమస్య రెగ్యులర్‌గా వర్కౌట్ చేయడం, హెల్దీ ఫుడ్ తీసుకోవడం, ధూమపానం, పొగాకుకి దూరంగా ఉండడం వంటివి ఉన్నాయి. దీంతో పాటు సరిగ్గా నిద్ర ఉండేలా చూసుకోవాలి.

**తక్కువ నిద్రతో..** రోజుకి 7 నుంచి 8 గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల గుండె సమస్యలు వస్తాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. ముఖ్యంగా పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ రావడానికి కారణమవుతుందని యూరోపియన్ హార్ట్ జర్నల్ ప్రచురించిన ఓ అధ్యయనం పేర్కొంది. ఏడు నుంచి ఎనిమిది గంటల వరకు నిద్రపోవడం మంచిదని, దీంతో పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ ప్రమాదం తగ్గుతుందని స్వీడన్ స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇనిస్టిట్యూట్‌కి చెందిన అధ్యయన రచయిత డాక్టర్ షుయ్ యువాన్ చెప్పారు.

ఈ అధ్యయనం రెండు సార్లు జరిగింది. మొదటి దశలో పాల్గొన్నవారు.. PAD ప్రమాదంతో నిద్ర సమయం, మధ్యాహ్నం నిద్రపోవడం వంటి వాటి మధ్య లింక్‌ని అర్థం చేసుకున్నారు. రెండో దశలో.. జన్యు సమాచారం కోసం తెలుసుకునే ప్రయత్నం చేశారు.

**నిద్ర పట్టకపోవడానికి కారణాలు..** నిద్ర పట్టకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ఆరోగ్య సమస్యలు, గ్యాడ్జెట్స్ వాడకం, ఇంటర్నెట్ బ్రౌజింగ్, ఉదయం త్వరగా లేవకపోవడం వంటి కారణాలన్నీ నిద్రని దూరం చేస్తున్నాయి. తక్కువ నిద్ర, ఆలస్యంగా నిద్రపోవడం వల్ల మనకి మనంగానే చాలా సమస్యల్ని తెచ్చుకున్నవారవుతామని చెబుతున్నారు.

**పగటి పూట నిద్రపోతే సమస్యే..** నిద్ర తక్కువ అవ్వడమే కాదు.. అతి నిద్ర కూడా సమస్యని పెంచుతుందని చెబుతున్నాయి పరిశోధనలు. 8 గంటల కంటే ఎక్కువసేపు నిద్రపోవడం వల్ల కూడా %ూాాణ%(పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్) వచ్చే అవకాశాన్ని 24 శాతం పెంచుతుందని, అదే విధంగా పగటిపూట పడుకునే వారికి 32 శాతం ఈ సమస్య వచ్చే అవకాశం ఉన్నట్లుగా చెబుతున్నాయి.

**మంచి నిద్ర కోసం..** రోజు హ్యాపీగా పడుకునేందుకు నిద్రకి కనీసం గంట ముందైనా గ్యాడ్జెట్స్‌కి దూరంగా ఉండండి. అదే విధంగా డిన్నర్ త్వరగా చేయడం, లైట్ తక్కువగా ఉండడం, సౌండ్స్ డిస్టర్బ్ చేయకుండా ఉండడం వల్ల మంచి నిద్ర మీ సొంతమవుతుంది. అదే విధంగా పడుకునే ముందు పుస్తకాలు చదవడం, ధ్యానం వంటివి హ్యాపీ స్లీప్‌కి హెల్ప్ చేస్తాయి. సాయంత్రం తర్వాత టీ, కాఫీలు తీసుకోకపోవడమే ఉత్తమం. ఇలా నిద్ర ఎక్కువైనా, తక్కువైనా రిస్కే కాబట్టి, నిద్ర సరిగ్గా ఉండేలా చూసుకోండి.

# ఆరోగ్యానికి మేలు చేసే రాతి ఉప్పు



ఆరోగ్యానికి ఉప్పు చేటు చేస్తుందని మనకు తెలుసు. నిపుణులు సైతం ఇదే చెబుతారు. ఉప్పును ఎంత తక్కువ తింటే అంత మంచిదని సూచిస్తారు. అయితే రాళ్ల ఉప్పుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని మీకు తెలుసా? సాల్ట్ కు బదులుగా ఈ రాళ్ల ఉప్పు వాడితే ఎంత మేలు జరుగుతుందో తెలుసుకుందాం రండి.

మన తాతల కాలంలో అందరూ రాళ్ల ఉప్పునే వినియోగించే వారు. ఎందుకంటే సహజ పద్ధతుల్లో తయారైన ఆ ఉప్పు శరీరానికి ఆరోగ్యాన్ని అందిస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో దొరకుతున్న రసాయనాలు కలిపిన సాల్ట్ తో ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుంది. రాళ్ల ఉప్పును సాధారణంగా సముద్రం నుంచి తయారు చేస్తారు. సముద్రంలోని నీటిని మడుల్లో నిల్వ చేసి.. నీరు ఆవిరైన తర్వాత సోడియం క్లోరైడ్ కలిగిన గులాబి రంగు స్ఫటికలను దానిలో వేసినప్పుడు రాళ్ల ఉప్పు తయారవుతుంది. ఆయుర్వేదంలో, సేంద నమక్(రాళ్ల ఉప్పు) ను పురాతన కాలం నుండి ఔషధ గుణాలు కలిగిన పదార్థంగా పరిగణిస్తున్నారు. ఈ రాతి ఉప్పు సాధారణ దగ్గు, జలుబును నయం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కంటి చూపు, జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది.

**ఆరోగ్య ప్రయోజనాలు:** సేంద నమక్‌లో ఐరన్, జింక్, నికెల్, మాంగనీస్ వంటి శరీరానికి మేలు చేసే ఇతర ఖనిజాలు ఉన్నాయి. కానీ, ఈ పోషకాల కోసం దానిపై మాత్రమే ఆధారపడటానికి తగినంత పరిమాణంలో లేవని గమనించాలి.

తక్కువ సోడియం కంటెంట్ కారణంగా, సాధారణ ఉప్పు కంటే, సేంద నమక్ శరీరంలో సోడియం కంటెంట్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. సోడియం అధికంగా ఉన్నా.. లేక తక్కువగా ఉన్నా శరీరానికి హానికరమే.

దీనిలోని ముఖ్యమైన ఎలక్ట్రోలైట్ కంటెంట్ కారణంగా, ఇది కండరాల తిమ్మిరికి, మన శరీరంలోని నరాల సరైన పనితీరుకు సహాయపడుతుంది. కానీ, ఎలక్ట్రోలైట్స్, కండరాల తిమ్మిరితో వాటి సంబంధం గురించి అధ్యయనాలు కొనసాగుతున్నాయి.

ఆయుర్వేదం ప్రకారం, రాతి ఉప్పు జీర్ణక్రియకు సహాయపడుతుంది. మెరుగైన ప్రేగు ఆరోగ్యం, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, డయేరియా మొదలైన వాటితో పోరాడటానికి సహాయపడుతుంది.

సెంద నమక్ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని ఆయుర్వేదం సూచిస్తుంది.

సంక్షిప్తంగా చెప్పాలంటే, సేంద నమక్ ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. ఇది శరీరానికి అవసరమైన పోషకాలను కలిగి ఉంది. ఆయుర్వేదం ప్రకారం ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది.

# రోగులు తేనె తినవచ్చా? తినకూడదా




మధుమేహ వ్యాధిగ్రస్తులు తీపి పదార్థాలకు దూరంగా ఉండాలని సలహా ఇస్తున్నారు, లేకపోతే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి వారి వ్యాధి లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులకు తరచుగా వచ్చే ఒక ప్రశ్న ఏమిటంటే వారు తేనెను చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చా లేదా అనేది.

మధుమేహ వ్యాధిగ్రస్తులపై తేనె ప్రభావం గురించి ఏమీ చెప్పలేము, కానీ దానిపై కొంత పరిశోధన జరిగితే, టైప్ 2 మధుమేహ వ్యాధిగ్రస్తులకు కొంత మొత్తంలో తేనె ప్రయోజనకరంగా ఉంటుంది. తేనెలో చక్కెర లేకుండా యాంటీఆక్సిడెంట్లు మరియు ఆరోగ్యకరమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి. యాంటీఆక్సిడెంట్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించబడిన 2018 అధ్యయనంలో తెల్ల చక్కెరను తేనెతో భర్తీ చేయడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయని కనుగొన్నారు.

ఆరోగ్యవంతులకు తెల్ల పంచదార, పంచదార పొడి, చెరకు పంచదార మొదలైన వాటికి బదులుగా తేనెను వాడటం ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం అనడంలో సందేహం లేదు.

చక్కెర కంటే తేనె తియ్యగా ఉంటుంది.

చక్కెర కంటే తేనె తియ్యగా ఉంటుంది. అందుకే ప్రజలు తేనెను తక్కువగా తీసుకుంటారు. అలాగే, తేనె చక్కెర వంటి శుద్ధి ప్రక్రియ ద్వారా వెళ్ళదు, కాబట్టి ఇది ఆరోగ్యకరమైన ఎంపిక. కానీ చాలా మంది వైద్యులు మరియు ఆరోగ్య నిపుణులు మధుమేహ వ్యాధిగ్రస్తులు తేనెను ఉపయోగించకూడదని సిఫార్సు చేస్తున్నారు.

అధ్యయనం 2017 అధ్యయనంలో, మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు మరియు తేనె మధ్య సంబంధాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించారు. ఉపవాసం తేనె సీరం గ్లూకోజ్‌ను తగ్గిస్తుందని మరియు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతుందని అధ్యయనం యొక్క ఫలితాలు చూపించాయి. అలాగే, తేనె రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే హైపోగ్లైసీమిక్ ప్రభావాలను కలిగి ఉంటుంది.

చక్కెరతో పోలిస్తే తేనె ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు ఇది రక్తంలో చక్కెరను కూడా తగ్గిస్తుంది. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు తేనె పూర్తిగా సురక్షితమని నిరూపించడానికి ఇప్పుడు మరిన్ని పరిశోధనలు అవసరం. అందువల్ల, డయా బెటిక్ రోగులు తేనెను ఉపయోగించే ముందు వారి వైద్యుడిని సంప్రదించాలి మరియు వైద్యుడిని అడగ కుండా వారి ఆహారంలో ఏదైనా జోడించకూడదు.

తేనె వల్ల కలిగే 5 ఆరోగ్య ప్రయోజనాలు

1. దగ్గును తగ్గించడంలో తేనె సహాయపడుతుంది. ఇది గొంతు నొప్పితో పోరాడటానికి కూడా మీకు సహాయపడు తుంది. మీరు కొన్ని చుక్కల అల్లం రసం తీసుకుని అందులో ఒక టీస్పూన్ తేనె కలపాలి.

2. తేనె సహాయంతో శరీరాన్ని శక్తివంతంగా మార్చుకోవచ్చు. ఒక టేబుల్ స్పూన్ తేనెను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల శరీరానికి శక్తిని అందిస్తుంది.

3. తేనెలో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇది కండరాలను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. శరీరం యొక్క కండరాలు ఎంత బలంగా ఉంటే, శరీరం వేగంగా కష్టమైన పనిని చేయగలదు. అటువంటి పరిస్థితిలో, శరీరం యొక్క కండరాలను బలోపేతం చేయడానికి తేనెను తీసుకోవడం వల్ల గొప్ప ప్రయోజనం ఉంటుంది.

4. తేనెలోని యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ గుణాలు గాయాలను నయం చేయడంలో సహాయపడతాయి. గాయం నయం చేయడానికి తేనెను ఉపయోగించవచ్చు. ముఖ్యంగా బర్నింగ్ తర్వాత.

5. తేనెను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది మరియు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

6. రోజూ రెండు చెంచాల తేనె తింటే జుట్టు రాలడాన్ని అరికట్టవచ్చు.

7. చర్మం అందంగా మరియు మెరిసేలా చేయడానికి తేనెను తీసుకోవడం కూడా సహాయపడుతుంది. చర్మం మెరుగుపడాలంటే చల్లటి నీటిలో తేనె మిక్స్ చేసి రోజూ తాగాలి. డయాబెటిస్‌లో తేనె రక్తంలో చక్కెర స్థాయిని ఎందుకు పెంచదు? డయాబెటిస్‌లో తేనె ఎందుకు రక్తంలో చక్కెర స్థాయిని పెంచదు

తేనె యొక్క గ్లైసెమిక్ ఇండెక్స్ విలువ చక్కెర కంటే తక్కువగా ఉంటుంది. నిజానికి, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ విలువ కలిగిన ఆహారాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచివిగా పరిగణించబడతాయి. ఎందుకంటే గ్లైసెమిక్ ఇండెక్స్ నిజానికి ఆహారం యొక్క విలువ లేదా విలువను తెలియజేస్తుంది, దీనిలో మీ రక్తంలో గ్లూకోజ్ స్థాయి నెమ్మదిగా లేదా వేగంగా పెరగడాన్ని ఏదైనా ఆహారం ద్వారా గుర్తించవచ్చు. తేనె యొక్క గ్లైసెమిక్ ఇండెక్స్ విలువ 55. అంటే చక్కెర గ్లైసెమిక్ ఇండెక్స్ విలువ 65 కంటే తక్కువ. అంటే తేనె, పంచదార అని అర్థం.

## శివాలయం కీ (ఎల్ఈడి) టీవీ వితరణ



రావికమతం, (విశాఖ సమాచారమ్): కొత్తకోట పరిసర ప్రాంతాల్లోని అత్యంత ప్రాముఖ్యత గల కొత్తకోట శివకేశవుల ఆలయంలో శివాలయం గర్భగుడిలో జరిగే పూజ ఇతర అభిషేకలు కార్యక్రమాలను దేవాలయం మండపంలో గల భక్తులు వీక్షించేందుకు సౌకర్యవంతంగా ఉండేందుకు (ఎల్ఈడి )టీవీ ని విశాఖపట్నం కి చెందిన ప్రముఖ ఐరన్ వ్యాపారవేత్త అగర్వాల్ కొత్తకోట వాస్తవ్యులు పెనుగొండ నానాజీ ప్రోత్సాహంతో దేవాలయానికి అందించడం జరిగింది . సదరు ఎల్ఈడి టీవీని ఈరోజు శివాలయం చైర్మన్ గుమ్ముడు దొరబాబు, విష్ణాలయం చైర్మన్ శ్రీ పెనుగొండ నానాజీ ప్రారంభం చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ భీమరాతి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీత రాముల వారి పెండ్లి రాట



రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట శ్రీ శివ కేశవ స్వామి ఆలయ ప్రాంగణం లో రేపు ఉదయం జరిగే శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తకోట శివకేశవుల ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కేదారశెట్టి పోతురాజు దంపతులు మరియు పెనుగొండ శ్రీనివాస్ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. కావున ఈరోజు దేవాలయ ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా పెళ్లి రాటవేసే కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామ పెద్దలు, మహిళలు ఆలయ అర్చకులు జోగి శాస్త్రి, రేజేటి విజయ భాస్కర్ పాల్గొన్నారు. శ్రీ సీత రాములు కల్యాణం అనంతరం మహా అన్న సమారాధన కార్యక్రమం జరగనుంది.

## జి-20 సదస్సు "పైలాన్" జాతికి అంకితం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జి-20 సదస్సు గుర్తుండేలా ఏర్పాటుచేసిన "పైలాన్" ను రాష్ట్ర మున్సిపల్ శాఖామాత్యులు ఆదిమూలపు సురేష్ జాతికి అంకితం చేశారు. మంగళవారం ఆయన విఎంఆర్డిఎ పార్కులో జి-20 సదస్సు సందర్భంగా ఏర్పాటుచేసిన పైలాన్ ను ఐటి మంత్రివర్యులు గుడివాడ అమర్నాద్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వి.ఎం.ఆర్.టి.ఏ చైర్మన్ అక్రమాన్ని విజయనిర్మల,మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శి వై. శ్రీ లక్ష్మి, తో కలసి జాతికి అంకితం చేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ శాఖా మాత్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జి-20 సదస్సు గుర్తుండీ పోయేలా పైలాన్ ను ఏర్పాటు చేసాము అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యుటీ మేయరు జియ్యాని శ్రీధర్, జిల్లా కలక్టర్ డాక్టర్ ఎ మల్లిఖార్జున, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు, వైఎస్ఆర్సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్నిస్ క్రీడాకారుని సత్కరించిన జార్జి క్లబ్ క్రీడాకారులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇటీవల భీమవరంలో జరిగిన వెటరన్స్ టెన్నిస్ పోటీల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న అనకాపల్లి జార్జి క్లబ్ టెన్నిస్ క్రీడాకారుడు విశ్రాంతఏ ఎం ఏ ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ విల్లూరి అప్పల స్వామినాయుడును టెన్నిస్ క్రీడాకారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటరమణ ,డాక్టర్ కె విష్ణుమూర్తి, డాక్టర్ గాంధీ, గంటి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట మండలం, సీతారాంపురం జంక్షన్ వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్నా లారీని విజవాడ నుండి విశాఖపట్నం వెళ్తున్న Ap10AL 6563 వేగనర్ కార్ డీకొట్టడంతో ఘోర ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా 5 గురు గాయాలు పాలయ్యారు గాయపడిన వారిని అబులెన్సలో తుని ఏరియా ఆసు పత్రికి తరలించారు.

## విజయవంతంగా ముగిసిన సారెక్స్-2023

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ సముద్రపు ఒడ్డు నుంచి 20 కి.మీ. దూరంలో నిర్వహించిన ఇండియన్ కోస్టార్డ్- రీజనల్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఎక్సర్సైజ్ (సారెక్స్-2023) విజయవంతమైనట్లు కాకినాడ కోస్టార్డ్ స్టేషన్ కమాండెంట్ టీఆర్కే రావు తెలిపారు. బుధవారం ఇండియన్ కోస్టార్డ్- కాకినాడ స్టేషన్ ఆధ్వర్యంలో సముద్రంలో విపత్తు స్పందన, నిర్వహణపై మాక్ డ్రిల్ జరిగింది. ఓ చమురు నౌకలో అగ్ని ప్రమాదం సంభవించగా.. మంటలను అదుపులోకి తెచ్చి, నౌక సిబ్బందిని, ఇతర ప్రయాణికులను రక్షించేందుకు కోస్టార్డ్ చూపిన ధైర్యసాహసాలు, శక్తిసామర్థ్యాలకు ఈ మాక్ డ్రిల్ ప్రతిబింబంగా నిలిచింది. సముద్రపు నీటిని అధిక పీడనంతో ప్రమాదం సంభవించిన నౌకపైకి వెదజల్లడం, సముద్రంలో పడిపోయిన వారిని స్పీడ్ బోట్లతో రక్షించడం, చేతక్ హెలికాప్టర్తో గజ ఈతగాళ్లను సముద్రంలోకి దింపడం, ప్రమాదంలో ఉన్న వారిని రక్షించి, మెడికల్ నౌకలోకి చేర్చడం వంటి వాటిని ప్రదర్శించారు. మాక్ డ్రిల్లో ల్లో రిమోట్తో పనిచేసే లైఫ్ బోట్లు (%=వవోవ శ్రీఅటవవఎబశీఎ%) ఉత్తమ ప్రదర్శన కనబరచాయి. మాక్ డ్రిల్ అనంతరం కమాండెంట్ టీఆర్కే రావు మాట్లాడుతూ భారత తీరప్రాంత గస్తీ దళం ప్రారంభం నుంచి అసమాన శక్తిసామర్థ్యాలను ప్రదర్శిస్తూ ప్రపంచంలో అత్యుత్తమ తీరప్రాంత రక్షణ దళాల్లో ఒకటిగా కొనసాగుతోందని తెలిపారు. సహజ విపత్తులు లేదా ప్రమాదవశాత్తు నౌకల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా చూసేందుకు కోస్టార్డ్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రాణాలను కాపాడటానికి అత్యంత ప్రాధాన్యమిస్తామని తెలిపారు. విపత్తు నిర్వహణలో కీలకమైన సన్నద్ధతను, శక్తిసామర్థ్యాలను పరీక్షించుకునేందుకు ఇలాంటి ఎక్సర్సైజ్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏటా ప్రాంతీయ ఎక్సర్సైజ్లు జరుగుతుంటాయని.. అదే విధంగా రెండేళ్లకోసారి అంతర్జాతీయ ఎక్సైజ్లు జరుగుతున్నట్లు వివరించారు. గతేడాది నిర్వహించిన అంతర్జాతీయ ఎక్సర్సైజ్లో 22 దేశాలు పాల్గొన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంతో కూడిన రీజనల్ ఎక్సర్సైజ్ (సారెక్స్-2023) నిర్వహణ బాధ్యతను కాకినాడ కోస్టార్డ్ స్టేషన్కు అప్పగించినట్లు వెల్లడించారు. ఈ ఎక్సర్సైజ్లో ఐసీజీఎస్ సముద్ర పహెరెదార్, ఐసీజీఎస్ విగ్రహ, ఐసీజీఎస్ కనకలత బారువా, ఐసీజీఎస్ ప్రియదర్శిని, చార్లీ 430, చార్లీ 438, చార్లీ 449 నౌకలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీన నిర్వహించిన వర్క్షాప్లో రూపొందించిన ప్రణాళికను క్షేత్రస్థాయిలో నిజ వాతావరణంలో అమలుచేసేందుకు బుధవారం ఈ ఎక్సర్సైజ్ను చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం సహకారం, సమన్వయంతో నిర్వహించిన ఈ ఎక్సర్సైజ్ విజయవంతమైందని.. ఇందుకు ఇండియన్ కోస్ట్ గార్డ్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఓఎన్జీసీ, వేదాంత, కేఎస్పీఎల్, రిలయన్స్కు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కమాండెంట్ టీఆర్కే రావు పేర్కొన్నారు.



**వివిధ శాఖల సమన్వయంలో విజయవంతం: డీఆర్వో కె.శ్రీధర్రెడ్డి:** కాకినాడ డీఆర్వో కె.శ్రీధర్రెడ్డి సారెక్స్-2023 ఎక్సర్సైజ్ను మొదటి నుంచి చివరి వరకు పరిశీలించి, కార్యకలాపాలను పర్యవేక్షించారు. సారెక్స్-2023లో రెవెన్యూ, విపత్తు స్పందన, వైద్య ఆరోగ్యం, మునిసిపల్, మత్స్య, మెరైన్ పోలీస్ తదితర శాఖలు భాగస్వామ్యమయ్యాయని వివరించారు. మాక్ డ్రిల్ సందర్భంగా కోస్టార్డ్ రక్షణ సిబ్బంది రక్షించిన వారిని సిటీ హాస్పిటల్ (సారెక్స్ హాస్పిటల్)కు తరలించి, వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రమాదం ఎప్పుడు.. ఏ రూపంలో వస్తుందో చెప్పలేమని.. అందుకే సదా సన్నద్ధతతో ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ సన్నద్ధతా సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు, పరీక్షించేందుకు, విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలపై పటిష్ట ప్రణాళికల రూపకల్పనకు

ఇలాంటి ఎక్సర్సైజ్లు ఉపయోగపడతాయన్నారు. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు డీఆర్వో శ్రీధర్రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ కోస్టార్డ్ కాకినాడ స్టేషన్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి పరీక్షలను ఎలాంటి అవంతరాలు జరగకుండా చూడాలి



విజయనగరం: పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తో కలసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా కలెక్టర్లతో బుధ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు మొత్తం 8 రోజులు జరుగుతాయని, ప్రతి రోజూ ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతుందని ఆయన వివరించారు. పదవ తరగతి పరీక్షలు ప్రాముఖ్యత కలిగి ఉందని, అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. పక్కా కార్యాచరణతో, అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సూర్య కుమారి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ తగు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ నెల 3 నుండి 18 వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. జిల్లాలో 25 మండలాల్లో 127 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 24,099 మంది రెగ్యులర్ అభ్యర్థులు, 1,428 ప్రైవేటు అభ్యర్థులు మొత్తం 25,527 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు .

పరీక్షల కేంద్రాలను తఃసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు తనిఖీ చేసి ప్రతి రోజు జిల్లా కల్లెకర్ కు నివేదికలు అందజేయలన్నారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా తహసిల్దార్లు చూడాలన్నారు. 9 ఫ్లైయింగ్ స్క్వాడ్లను తఃసిల్దార్ల ఆధ్వర్యం లో వేస్తున్నట్లు తెలిపారు. . ప్రశ్నా పత్రాల కష్టోడియన్ గా జిల్లా రెవిన్యూ అధ్దికారి వ్యవహరిస్తారని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా జరగవలసిన బందోబస్త్ ఏర్పాట్లను పటిష్టంగా ఉండేలా చూడాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అలెర్ట్ గా ఉండాలని తెలిపారు. స్పాట్ వాల్యుయేషన్ పూర్తి అయ్యేవరకు స్ట్రాంగ్ రూమ్ అయిన కోట హై స్కూల్ వద్ద పోలీస్ బందోబస్త్ ఉండాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద తాగు నీటి సరఫరా ఉండాలని, వైద్య శాఖ వారు ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ వారు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఆర్.టి.సి వారు పరీక్షా సమయాలలో అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి గ్రామం నుండి ప్రత్యేక బస్సు లను నడపాలని సూచించారు. సందేహాలకు, సమస్యల నివారణకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని 94943 26124 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని అన్నారు.

ఈ సమావేశం లో జిల్లా రెవిన్యూ అధికారి గణపతి రావు, జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వర రెడ్డి , డి.ఎం.హెచ్.ఓ డా.రమణ కుమారి, డి.ఎస్.పి శేషాద్రి , పరీక్షల అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మి కుమారి, విద్యుత్ శాఖ ఎస్.ఈ., డిప్యూటీ డి.ఈ.ఓ లు ఆర్.టి.సి ఆర్.ఎం తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు సహకారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏప్రిల్ లో పది వేల మంది కి ఉపాధి లక్ష్యంగా msme development corporation ఏర్పాటు చేస్తామని రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు బీ వీ రామారావు వెల్లడించారు. హెూటల్ దశపల్లాలో మంగళ వారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంస్థ ఏర్పాటుకి గాను అనకాపల్లి జిల్లా అచ్చుతా పురంలో 110 ఎకరాలు స్థలం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కన్నా ప్యాకేజీ ఏమాత్రం మంచిది కాదు అన్నారు. అప్పట్లో ఈ విషయంలో అప్పటి సీఎం చంద్రబాబు ను తాను వ్యతిరేకించా అని గుర్తు చేశారు. తాము ఏర్పాటు చేసే కార్పొరేషన్ ద్వారా పరిశ్రమలకు ముడి సరుకులు సరఫరా చేస్తాము అని తెలిపారు. గాజువాక ఆటో నగర్ లో గల కేంద్ర ప్రభుత్వం సంస్థ msme వలన ఏమాత్రం ఉపయోగం లేదు అన్నారు. గత 30 ఏళ్లుగా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు. ఆసక్తి గల వారు 98666- 49369 నంబర్ కి కాల్ చేస్తే పరిశ్రమల స్థాపనకు సహకారం అందిస్తానని అన్నారు. గత టీడీపీ, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సమ్మిట్ ల వలన ఎటువంటి ప్రయోజనం లేదు పబ్లిసిటీ కి మాత్రమే ఉపయోగ పడుతుంది అన్నారు. రాష్ట్ర మంత్రులకు వారి శాఖల మీద అవగాహన లేదు. అన్నారు. పరిశ్రమలు అభివృద్ధికి కృషి చేస్తూ వుంటాను అని స్పష్టం చేశారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఎన్నికలు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.

బుధవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును కలెక్టర్ కృతికా శుక్లా..రెవెన్యూ, ఎన్నికల, అగ్నిమాపక శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి తనీఖి చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్నంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని కలెక్టరు వివరించారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా (టీడీపీ), రావూరి వెంకటేశ్వరరావు(వైసీపీ),



సబ్బారపు అప్పారావు(బీఎస్పీ), బాజిబోయిన వెంకటేష్ నాయుడు (కాంగ్రెస్), జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి ఎన్. సురేంద్ర ఆనంద్, కాకినాడ పట్టణం తహసీల్దార్ సీతాపతి రావు, కలెక్టరేట్, కాకినాడ పట్టణ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు ఎం.జగన్నాథం, సీహెచ్.లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## బీమా నగదు అందజేసిన వైసిపి నేత భాస్కరరావు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 80 వార్డ్ అంబేద్కర్ నగర్ 23వ సచివాలయంలో గవరపాలెం వాస్తవ్యులు సూరిశెట్టి అప్పల నరసమ్మ మృతి చెందడంతో ఆమె భర్త సూరిశెట్టి శివకు వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా దహన సంస్కరణ నిమిత్తం పదివేల రూపాయలు నగదు 80వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కరరావు అందజేశారు. మృతి చెందిన వారి కుటుంబానికి వైయస్సార్ భీమా లక్ష రూపాయలు అంద చేయడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి సతీష్, వెల్ఫేర్ సెక్రెటరీ బి ఈశ్వరరావు, వాలంటీరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక వేగి వీధిలో శ్రీ ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు వేగి కృష్ణ నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుల మారిశెట్టి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## హద్దులు పక్కాగా ఉండాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రీ సర్వే అనంతరం హద్దులు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. పాలకొండ మండలం తుమరాడ గ్రామంలో భూ రీ సర్వే పనులు, సర్వే రాళ్ళు పెట్టడం తదితర అంశాలను జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ తో కలసి జిల్లా కలెక్టర్ బుధ వారం పరిశీలించారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సర్వే రాళ్ళు వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కో ఆర్డినేట్స్ పక్కాగా నిర్ణయించి రైతుల భాగస్వామ్యంతో రాళ్ళను పెట్టుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, తహశీల్దార్ పి. సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## గొర్లె సూరిబాబును సత్కరించిన మేకల హనుమంతు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షులు ఆంధ్రరాష్ట్ర పంచాయితి రాజ్ విభాగం అధ్యక్షులు.మేకల హనుమంతు అనకాపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి విచ్చేశారు నూతనంగా ఎన్నికైన అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా వైఎస్ఆర్సిపి పంచాయితి వింగ్ అధ్యక్షులు,జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు గొర్లి సూరిబాబు ని దుస్సాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. అలాగే మూడు జిల్లాల పంచాయితీ రాజ్ రీజనల్ కో ఆర్డినేటర్ యలమంచిలి ఎంపీపీ బొద్దపు గోవింద్ నీ సత్కరించారు. రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థ లో ఎన్నో అద్భుతమైన మార్పులు వచ్చాయి అని ప్రతి గ్రామంలో సచివాలయం వ్యవస్థని తీసుకొచ్చి ప్రజలకి అన్ని విధాలా ఉపయోగము పడేలా చేశారు అని, 2024 లో మళ్ళీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. పంచాయతీ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి అంటే వైఎస్ఆర్సీపీ మళ్ళీ అధికారంలోకి రావాలని దానికి అందరం కలసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎంపీపీలు అందరు పాల్గొన్నారు.

## జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ విశాఖ ప్లైడియన్స్‌కు నూతన అధ్యక్షుడు గా డా.ఆర్.వెంకటేశ్వరరావు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ విశాఖ ప్లైడియన్స్ కు నూతన కార్యవర్గం ఈరోజు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం, డాబాగార్డెన్స్‌లో 4వ ప్రమాణ స్వీకార వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ అధ్యక్షురాలు జేఎఫ్ఎం అంబికా మాట్లాడుతూ నూతన అధ్యక్షుడు జేసీ డా.వెంకటేశ్వరరావును జేసీ విశాఖ ప్లైడియన్స్‌కు ఆహ్వానించారు. పదవీ విరమణ చేసిన అధ్యక్షురాలిగా, జెసి సభ్యుల మద్దతుతో ఆమె తన పదవీ కాలంలో చేపట్టిన పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను తెలియజేసింది. కొన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు - యువతకు లైఫ్ స్కిల్స్‌లో శిక్షణా కార్యక్రమాలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, క్రీడా సమావేశాలు, వైద్య మరియు రక్తదాన శిబిరాలు, సామాజిక కార్యకర్తల సన్మానం, వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు, మొక్కలు నాటడం, ఒక్క సారి వాడే ప్లాస్టిక్ బ్యాగ్లను నిరోధించే కార్యక్రమాలు మరియు మరెన్నో జూనియర్ చాంబర్ ఇంటర్ నేషనల్ ప్లైడియన్స్ విశాఖ సభ్యులు మరియు సమాజం యొక్క ప్రయోజనం కోసం వారి కృషికి గుర్తింపుగా వారు అమలు చేసిన ప్రాజెక్ట్‌లకు ఉత్తమ అవార్డులు మరియు ప్రశంసలు అందుకున్నారు. నూతన కార్యవర్గానికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మరియు ప్రస్తుత సంస్థ యొక్క అన్ని కొత్త కార్యక్రమాలలో పాల్గొంటారని ఆమె తెలియజే శారు. జూనియర్ చాంబర్ ఇంటర్ నేషనల్ పద్ధతుల ప్రకారం, ఆమె కొత్త అధ్యక్షుడికి కాలర్ మరియు గావెల్‌ను అందజేసి, జె.సి సభ్యులతో కలిసి సత్కారం చేసి, పదవిని అంగీకరించమని ఆహ్వానించారు.

ప్రమాణస్వీకారం చేసిన అనంతరం జేసీ డాక్టర్.ఆర్.వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలుపుతూ సభ్యులతో పాటు సమాజానికి మేలు చేసే కొత్త పథకాలతో సమాజానికి సేవ చేస్తూ సభ్యుల ఆశలకు అనుగుణంగా పని చేస్తానని తెలియజేసారు.

కరపత్రాల రూపంలో ఉన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ముఖ్య అతిథి, గౌరవ అతిథి విడుదల చేశారు. ఈ కొత్త ప్రాజెక్ట్‌లలో - సైబర్ క్రైమ్ అవగాహన, ఆర్ .ఓ వాటర్ ప్రాజెక్ట్, శిక్షణ కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమం, యోగా కార్యకలాపాలు, రక్తదాన శిబిరాలు, మాదకద్రవ్య వ్యసన నిరోధక కార్యక్రమం మొదలైనవి ఉన్నాయి. కొత్త సభ్యులను పరిచయం చేసి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత చేర్చుకున్నాడు.

జెసి సభ్యులు, ఎల్ఓ సభ్యుల సహకారం మరియు మద్దతుతో కొత్త ప్రాజెక్టులను అమలు చేయడంలో తప్పకుండా విజయం సాధిస్తానని ఆయన తెలియజేశారు.

గౌరవ అతిథి జె ఎఫ్ ఎమ్ రూపా మాట్లాడుతూ, జె ఎఫ్ ఎమ్ అంబికా ద్వారా సమాజానికి ఎంతో ఉపయుక్తమైన ప్రాజెక్టులు విజయవంతంగా అమలు చేయబడటం మరియు ఆమె చిత్తశుద్ధి మరియు నిబద్ధత పట్ల ఆమె చొరవను అభినందిస్తున్నందుకు తాను చాలా సంతోషంగా ఉన్నాను.

కొత్త ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో ముందుకు వస్తున్న జెసి డాక్టర్ ఆర్వీఆర్ ని ఆమె అభినందించారు మరియు అతని నిజాయితీ మరియు నిజాయితీ సేవ ఖచ్చితంగా విజయానికి దారి తీస్తుంది. తాను ఎల్లవేళలా జేసీ వెంటే ఉంటానని, తన వంతు సాయం అందిస్తానని చెప్పారు.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పి.వి.లక్ష్మీనారాయణ, అసోసియేట్ ప్రొఫెసర్, న్యూక్లియర్ ఫిజిక్సు విభాగం అధి పతి, ఆంధ్ర విశ్వవిద్యాలయం మాట్లాడుతూ విశాఖ ప్లియాడియన్స్ చేపడుతున్న సేవలు, కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎంతో ఉపయోగకరమైన, ప్రతిష్టాత్మకమైన పథకాలను విజయవంతంగా అమలు చేయడంలో వారి కృషిని అభినందించారు.

జేసీ విశాఖ ప్లైడియన్స్ అధ్యక్షుడిగా నేడు సత్కరిస్తున్న నూతన అధ్యక్షుడు జేసీ డా.ఆర్.వెంకటేశ్వరరావు తనకు యూనివర్సిటీలో సీనియర్‌గా పరిచయస్తుడు అని అభినందనలు తెలిపారు.

జె.సి. డా.ఆర్వీఆర్ తన పదవీ కాలంలో కొత్త ప్రాజెక్టులు చేపట్టినందుకు ఆయన అభినందనీయులు, ఎలాంటి సంకోచం లేదని, ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేస్తానన్నారు. కింగ్ జార్జ్ హస్పిటల్ లో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కొంత సహాయం అవసరమని జెసిని పరిశీలించాలని సూచించారు.

జేసీ డా.ఆర్వీఆర్ తన పదవీ కాలంలో కొత్త ప్రాజెక్టులను చేపట్టినందుకు ఆయనను అభినందిస్తూ, తనకు ఎలాంటి సందేహం లేదని, ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేస్తానని తెలిపారు.

అతను ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తన కృతజ్ఞతలు తెలియజేసాడు మరియు ఏ విధమైన సహాయం కోసం ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చు నని ముఖ్యఅతిథి ప్రసంగానికి జెసి డా. ఆర్వీఆర్ స్పందిస్తూ, జెసి సంస్థకు అందించిన సహాయానికి డా. పి.వి లక్ష్మీనారాయణకి కృతజ్ఞతలు తెలిపారు.

జూనియర్ చాంబర్ కి సహాయం అందించడంలో హామీ ఇచ్చిన జె ఎఫ్ ఎమ్ రూప మరియు మాజీ ప్రెసిడెంట్ జె ఎఫ్ ఎమ్ అంబికాకు కూడా అతను తన కృతజ్ఞతలు తెలియజేశారు.

జెసి దినేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

## బోటనీ విభాగాన్ని సందర్శించిన వీసీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం బోటనీ విభాగాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విభాగంలో ఉన్న వివిధ మెక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్వయంగా అభివృద్ధి చేస్తున్న వివిధ మెక్కలతో కూడిన నర్సరీని పరిశీలించారు. విద్యార్థులను అడిగి మెక్కల వివరాలు, ప్రత్యేకతలు, వాటిని పెంచే విధానం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే విధంగా కృషిచేయాలని సూచించారు. వర్సిటీలో నూతనంగా నిర్మించే పలు భవనాల వద్ద సుందీకరణ, మెక్కలు నాటే కార్యక్రమంలో విభాగం విలువైన సూచనలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.రత్నకుమార్, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు అండగా వైకాపా ప్రభుత్వం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన పరవాడలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు పాల్గొని స్వయం సహాయక సంఘాలకు మూడో విడత చెక్కులను అందజేసి డ్వాక్రా మహిళల అండగా వైకాపా ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో 5319 ఎస్ హెచ్ జి ఎస్ లో ఉన్న 45,324 మంది డ్వాక్రా మహిళలకు గాను 3 వ విడత గా 53.08 కోట్ల రూపాయలు వై.ఎస్.ఆర్ ఆసరా గా అందించడం జరిగిందని తెలిపారు. పరవాడ మండలానికి సంబంధించి 1143 మంది పేద మహిళల 12.90 కోట్ల రూపాయలు,. మొత్తం మూడు విడతలుగా కలిపి పరవాడ మండలం లో 38.90 కోట్ల రూపాయలు జమ చెయ్యడం జరిగింది అని తెలిపారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ పక్ష పాత ప్రభుత్వం అన్న విదంగా మహిళ సాధికారతే ధ్యేయంగా స్వయం సహాయక సంఘాలు లో ఉన్న పేద మహిళలకు ఆర్థిక పురోగతి కై ఈ వై.ఎస్.ఆర్ ఆసరా అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజాసంకల్పయాత్రలో డ్వాక్రా మహిళలు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి తమ కష్టాలను చెప్పడంతో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్వాక్రా మహిళలకు అండగా ఉండి డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన మాట ప్రకారం వైయస్సార్ ఆసరా కింద మూడు విడతల్లో పొదుపు మహిళల ఖాతాల్లో నగదు జమ చేశారని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్, జడ్పిటిసి పైల సన్యాసిరాజు, వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు , సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు కోన రామరావు, ఉప సర్పంచ్ బండారు రామరావు, ఎంపీడీఓ హేమ సుందరరావు, ఏపిఎం కనకమ్మ, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, తిక్కవాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, రెడ్డి శ్రీనివాసరావు, బండారు కృష్ణబాబు, పైల అప్పలనాయుడు, పైల హరీష్ డ్వాక్రా సి.సి లు, వివోఏలు, డ్వాక్రా మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఆటో కార్మికులు పోరాడాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ పిలుపు సందర్భంగా విశాఖలో విస్తృతంగా ప్రచారం సాగుతున్నది. ఈ రోజు విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ కార్మికులనుద్దేశించి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు, సిఐటియు నాయకులు అప్పలరాజు ప్రసంగించారు. చలో ఢిల్లీ పోస్టర్లను కార్మికులు ఆవిష్కరించారు. రైల్వే ఆటో స్టాండ్ నాయకులు నాయుడు, ప్రసాద్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలు కార్మికవర్గం, రైతాంగానికి పూర్తి వ్యతిరేకం. పెట్రోల్, డీజిల్ ధరలను ప్రభుత్వాలు పెంచడం వలన అన్ని వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. ప్రజలకు ప్రయాణాల భారం అవుతున్నాయి. ఏకీకృత పన్నుల విధానాలు పేరుతో కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల రూ?1.5లక్షల కోట్లు పన్నుల భారం పెంచింది. ప్రజల ఆహార పదార్థలపై కూడ పన్నులు విధిస్తున్నది. ధనవంతులు, కార్పొరేట్లలపై పన్నుల తగ్గించి సామాన్యులపై పన్నుల భారాన్ని పెంచే విధానాన్ని బిజెపి అమలు చేస్తుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్ ధరలు తగ్గినా మన దేశంలో పెట్రోల్ ధరలు పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నది. బిజెపి విధానాలపై నిరసన తెలియజేయడానికి లక్షలాది మందితో జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కార్మికులకు సిఐటియు నాయకులు వివరించారు.

## హైదరాబాద్‌లో కొత్తగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాన్ని ప్రారంభించిన యూఐడీఏఐ ప్రాంతీయ కార్యాలయం

**విజయవాడ, (పీఐబీ):** భారత విశిష్ట ప్రాధికార సంస్థ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్‌పై దృష్టి సారించి ఆధార్ హోల్డర్‌లకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి నిబద్ధతతో సమకాలీకరించి కొత్త 'గ్రీవెన్స్ రిడ్రెసల్ సెంటర్'ను ప్రారంభించింది.

హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా మరియు కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ %డ% నికోబార్ దీవుల నివాసితులకు ఆధార్ సంబంధిత సేవలను అందిస్తుంది. సగటున 200 మంది నివాసితులు తమ ఫిర్యాదుల పరిష్కారం కోసం హైదరాబాద్ ఆర్ఓ కార్యాలయానికి వస్తుంటారు.

ఈ కార్యాలయంలో పూర్తి ఎయిర్ కండిషన్డ్ సదుపాయంతో పాటు కూర్చునేందుకు తగిన ఏర్పాట్లు ఉన్నాయి. అలాగే చక్రాల కుర్చీలు మరియు సీసీటీవీ నిఘా వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలు ఉన్నాయి. దివ్యాంగులు మరియు వృద్ధుల అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని ఈ కేంద్రం రూపొందించబడింది.

యూఐడీఏఐ సీఈఓ డాక్టర్ సౌరభ్ గార్గ్ మాట్లాడుతూ ప్రజలకు సేవా అనుభవాన్ని మెరుగుపరచడానికి హైదరాబాద్ ఆర్ఓ చేసిన కృషిని అభినందించారు. ఆధార్ స్వీకరణ మరియు వినియోగంలో నిరంతర వృద్ధి ఉందని డాక్టర్ గార్గ్ తెలిపారు. యూఐడీఏఐ మరియు దాని కార్యాలయాలు నివాసితుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు.

మొత్తంగా యూఐడీఏఐ ఇప్పటివరకు 1.36 బిలియన్లకు పైగా ఆధార్‌లను జారీ చేసింది. సగటున రోజుకు 70 మిలియన్ల ఆధార్ ప్రామాణీకరణ లావాదేవీలు జరుగుతున్నాయి.ప్రజల జీవన సౌలభ్యాన్ని ఇది ఏ విధంగా సులభతరం చేసిందో ఈ సంఖ్య సూచిస్తుంది.

## శ్రీ.శ్రీ.శ్రీ. పెద్దమ్మతల్లి గ్రామ దేవత పండుగలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.పి.టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** :ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ వారి పర్యటనలో భాగముగా సీతానగరం మండలం,తామర ఖండి గ్రామ ఎంపీటీసీ ఎగిరెడ్డి గౌరీ ,శ్రీనివాసరావు చిన భోగిలి గ్రామ ఎంపీటీసీ బుజ్జి , వైస్ సర్పంచ్ బల్ల జగన్నాధం , ముడడ్ల శంకర్ రావు, గొల్లు వెంకట నాయుడు మన్మథ రావు ఇతర గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ఘనముగా నిర్వహించిన పెద్దమ్మ తల్లి గ్రామ దేవత పండుగకు ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది . ఈ వేడుకల్లో భాగముగా గ్రామ యువకులుతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అధ్వర్యములో విశాఖపట్నంలో ప్రపంచములో ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన గ్లోబల్ ఇండస్ట్రియల్ సమ్మిట్ విజయవంతం అవ్వడంతో పాటుగా అంధ్రప్రదేశ్ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటుగా కొన్ని లక్షల కోట్ల పెట్టుబడులు రావడం దీనివలన ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా రాబోతున్నటు వంటి ఉద్యోగాల కల్పన గురుంచి ప్రభుత్వము అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమపథకాలు ముఖ్యంగా విద్య,వైద్యం మీద ప్రభుత్వం చేస్తున్న కృషి చాలా గర్వించదగ్గదని తెలియజేయడం జరిగింది, ఇటువంటి మంచి పరిపాలన అందిస్తున్న మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ని అందరూ ఆశీర్వదించాలని రాబోయే రోజుల్లో వారే ముఖ్యమంత్రి గా ఉండేటట్లు ఈ గ్రామ దేవత పండుగలో ప్రత్యేక పూజలు చేయుట జరిగింది.దేశములో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసేలా చేసిన ఘనత మన అభినవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని అనుటలో ఏటువంటి అతిశయోక్తి లేదని,తండ్రిని మించిన తనయుడుగా అన్ని వర్గాల వారు ఆనందముగా ఉండేటట్లు కృషి చేస్తున్న మన ప్రియతమ నాయకులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతగా రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా అందరూ ఆశీర్వదించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పైన తెలిపిన గ్రామ పెద్దలుతో పాటుగా గొల్లు వెంకట నాయుడు , బక్కు పేట సర్పంచ్ అప్పారావు ,జోగి నాయుడు,హేమ సుందర్ , ముఖ్య ప్రజా ప్రతినిధులు,పెద్ద యెత్తున ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3వ తేదీన పింఛన్లు పంపిణీ

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏప్రిల్ నెలలో పంపిణీ చేయవలసిన పింఛన్లు కొన్ని అనివార్య కారణాల వలన 3వ తేదీ నుండి పంపిణీ జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 1, 2 తేదీలు బ్యాంకులకు సెలవు దినాలు కారణంగా ఏప్రిల్ 3వ తేదీన పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పింఛను లబ్దిదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## బిక్కవోలులో దూడల ప్రదర్శన



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో పశువైద్యశాల నందు బుధవారం నాడు పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారు నిర్వహించిన లేగ దూడల ప్రదర్శనకు రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 40 దూడలు పోటీ పడగా ఒకటి రెండు మూడవ స్థానాలలో గేదే సత్యనారాయణ రెడ్డి ,ముప్పిడి కృష్ణారెడ్డి , బొట్టా సూరిబాబు దూడలు సొంతం చేసుకున్నాయి. ఈ ప్రదర్శనలో పాల్గొన్న రైతులందరికీ బహుమతులు మరియు మందులు అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సత్య గోవిందు , పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ అంబేద్కర్ ,అనపర్తి ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసరావు , బిక్కవోలు మండలంలో పనిచేస్తున్న పశు వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. రైతులకు పశుపోషణలో మెళకువలు, లింగ నిర్ధారిత వీర్యకణాల ప్రాముఖ్యత మొదలైన విషయాలపై జిల్లా పశు వైద్యాధికారి సత్య గోవింద్ అవగాహన కల్పించారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488